## విలేకరులు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార తెలుగు దినపత్రిక 'సంక్షేమ సాక్షి' లో విలేకరులుగా పనిచేయుటకు అని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాల నుండి బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి

సెల్ : 9951813334

E.mail : sankshemasakshi@mail.com



# సంక్షేమ సాక్షి

తెలుగు దిన పత్రిక

Printed and Published From : Kurnool | చీఫ్ ఎడిటర్ : కె.రాజేశ్వరి | ఆదివారం 03 మే, 2026 | సంపుటి : 3 / సంచిక : 223 / పేజీలు : 8 / వెల : రూ.2/-




### అమరావతి అభివృద్ధిలో మరో...
## ముందడుగు..!!

**క్వాంటం వ్యాలీలో ట్విన్ టవర్లకు గ్రీన్ సిగ్నల్**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధిలో భాగంగా ఏపీ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రాజధాని ప్రాంతంలోని క్వాంటం వ్యాలీలో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించతలపెట్టిన ట్విన్ ఆఫీస్ టవర్ల నిర్మాణానికి అధికారికంగా పరిపాలన అనుమతులు లభించాయి.

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధిలో భాగంగా ఏపీ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రాజధాని ప్రాంతంలోని క్వాంటం వ్యాలీలో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించతలపెట్టిన ట్విన్ ఆఫీస్ టవర్ల నిర్మాణానికి అధికారికంగా పరిపాలన అనుమతులు లభించాయి. రాజధాని నగరంలో మౌలిక సదుపాయాల కల్పన, పరిపాలనా యంత్రాంగానికి అవసరమైన కార్యాలయాల కోసం ఈ ట్విన్ టవర్లను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోంది. ట్విన్ టవర్ల (ం1 ు ం2) 'షెల్ అండ్ కోర్' నిర్మాణ పనుల కోసం రూ. 1208.41 కోట్లు కేటాయిస్తూ మున్సిపల్ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గత నెల (ఏప్రిల్) 23వ తేదీన జరిగిన 60వ ఏపీసీఆర్డీఏ అథారిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు

2



## మమతకు... చుక్కెదురు..!

ఎన్నికల సంఘం సర్క్యులర్‌కు 'సుప్రీం' ఓకే

టీఎంసీ ఆందోళనలు నిరాధారం: ఈసీ

ప్రజలకు అలర్ట్.. భయపడాల్సిన అవసరం లేదు

### స్వచ్ఛ రథాలకు న్యాచురల్ స్టార్
## నాని సహాయం..

**స్పందించిన డిప్యూటీ సీఎంవో..**

- 'మన పారిశుద్ధ్యం.. మన ఆరోగ్యం.. మన బాధ్యత'
- పవన్ ఆలోచనల నుంచి స్వచ్ఛరథాలు పురుడుపోసుకున్నాయి
- రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో ఈ స్వచ్ఛరథాలు విప్లవాత్మక మార్పులు
- చెత్త నుంచి సంపద సృష్టి అనే యజ్ఞంలో ప్రజలందరు భాగస్వాములు
- స్వచ్ఛరథాల గురించి ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలి

ఆంధ్రప్రదేశ్‌లో 'స్వచ్ఛరథాలు' కార్యక్రమానికి ప్రముఖ సినీ హీరో, న్యాచురల్ స్టార్ నాని సహాయం చేయడంపై ఉప ముఖ్యమంత్రి కార్యాలయం స్పందించింది. నాని సహాయంపై ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. అడిగిన వెంటనే సాయం చేయడంపై ప్రశంసలు కురిపించింది.



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో 'స్వచ్ఛరథాలు' కార్యక్రమానికి ప్రముఖ సినీ హీరో, న్యాచురల్ స్టార్ నాని సహాయం చేయడంపై ఉప ముఖ్యమంత్రి కార్యాలయం స్పందించింది. నాని సహాయంపై ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. అడిగిన వెంటనే సాయం చేయడంపై ప్రశంసలు కురిపించింది.
**డిప్యూటీ సీఎంవో ఎక్స్ పోస్టు..** 'మన పారిశుద్ధ్యం.. మన ఆరోగ్యం..

..2లో..

### 200 సీట్లలో...
## గెలుస్తాం..!!

- ఎన్నికల అనంతరం అన్నాడీఎంకే, ఎన్డీయేతో పొత్తుకు అవకాశం లేదు
- తమిళనాడు తదుపరి ముఖ్యమంత్రిగా విజయ్ 'విజనరీ పాలన' అందించనుంది
- విజయ్ అనేక అవాంతారాలను ఎదుర్కొని ముందుకు ప్రయాణం సాగించారు...
- ఇందుకు తగిన ఫలితం మే 4న వస్తుంది..విజయ్ టీవీకే ధీమా

**చెన్నై:** ఎగ్జిట్ పోల్ ఫలితాలతో ఉత్సాహంగా ఉన్న విజయ్ తమిళగ




వెట్రి కళగం (TVK) పార్టీ తమిళనాడులో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై ధీమా వ్యక్తం చేసింది. 2026 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు చారిత్రకం కానున్నట్టు తెలిపింది. టీవీకే ఎగ్జిక్యూటివ్ చీఫ్ కోఆర్డినేటర్ కేఏ సెంగోట్టియన్ శనివారం నాడు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, తమిళనాడులో ఏ పార్టీ మెజారిటీ సాధించకపోవడం అనే

..2లో..



### గత ఐదేళ్లలో గాడి తప్పిన
## విద్యారంగానికి.. ప్రక్షాళన : అనిత

**పాఠశాల విద్యాశాఖ అభినందనలు తెలపడం శుభపరిణామం**

- ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నిలవడం గర్వకారణం
- వందరోజుల ప్రణాళిక సత్ఫలితాలనిస్తూ.. ఫలితాల్లో మెరుగుదల కనిపించింది
- ఘన విజయం సాధించిన విద్యార్థులకు అభినందనలు..
- మంత్రి నారా లోకేశ్ వేసిన బాటలు నేడు విజయకేతనాలుగా మారాయి
- ప్రభుత్వ బడుల్లోనే చేర్పించండి.. ఉజ్వల భవిష్యత్తుకు భరోసా పొందండి

2

**అమరావతి:** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రత్యేక ప్రకటనల ద్వారా పాఠశాల విద్యాశాఖ అభినందనలు తెలపడం శుభపరిణామమని హోం మంత్రి అనిత అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నిలవడం గర్వకారణమన్నారు. వందరోజుల

### ప్రధాని మోదీ సభ...
## పేరు మార్పు..!!

తెలంగాణ రాజకీయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటుంది. అయితే, ఈసారి ఆయన పర్యటనకు ముందే ఒక ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ప్రధాని పాల్గొనే బహిరంగ సభ పేరు విషయంలో ప్రధానమంత్రి కార్యాలయం జోక్యం చేసుకోవడం, రాష్ట్ర బీజేపీ ప్రతిపాదించిన పేరును మార్చాలని ఆదేశించడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.

**'జనాగ్రహం' తీసేయమన్న పీఎంవో..**


- మోదీ పర్యటన ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటుంది
- రాష్ట్ర బీజేపీ ప్రతిపాదించిన పేరును మార్చాలని ఆదేశించడం
- ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది..
- ఈసారి మోదీ పర్యటన కేవలం రాజకీయ సభకే పరిమితం కాలేదు
- హైదరాబాద్‌లో సుమారు 8 వేల కోట్ల రూపాయల విలువైన
- అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు
- సానుకూల దృక్పథంతో, అభివృద్ధి మంత్రంతో ప్రజల్లోకి వెళ్లాలి
- ఈ తరుణంలో పేరు మార్పు తప్పనిసరి అయింది
- పీఎం కార్యాలయం ఆదేశాల మేరకు రాష్ట్ర బీజేపీ తక్షణమే స్పందించింది
- కేవలం 'ప్రధాని మోదీ బహిరంగ సభ'గా వ్యవహరించాలని నిర్ణయం
- కార్యకర్తలు ఇప్పుడు పాత పోస్టర్లను సవరించే పనిలో నిమగ్నమయ్యారు
- మే 10వ తేదీన ప్రధాని మోదీ షెడ్యూల్ అత్యంత బిజీగా ఉండనుంది
- ఈ సభకు రాష్ట్ర బీజేపీ నాయకత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేస్తోంది
- ఈ సభ ద్వారా అటు అభివృద్ధిని, ఇటు రాజకీయ బలాన్ని
- చాటుకోవాలని బీజేపీ భావిస్తోంది

2లో

తెలంగాణ రాజకీయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ



పర్యటన ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటుంది. అయితే, ఈసారి ఆయన పర్యటనకు ముందే ఒక ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ప్రధాని పాల్గొనే బహిరంగ సభ పేరు విషయంలో ప్రధానమంత్రి కార్యాలయం జోక్యం చేసుకోవడం, రాష్ట్ర బీజేపీ ప్రతిపాదించిన పేరును మార్చాలని ఆదేశించడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ తొలుత ఈ సభకు 'జనాగ్రహ సభ' అని పేరు పెట్టింది. సాధారణంగా 'జనాగ్రహం' అనే పదాన్ని రాజకీయ పోరాటాలు, నిరసనలు లేదా ప్రభుత్వ వ్యతిరేకతను వ్యక్తం చేసే సందర్భాల్లో వాడుతుంటారు. గతంలో మహిళా రిజర్వేషన్ బిల్లు వంటి అంశాలపై ప్రతిపక్షాల తీరును నిరసిస్తూ బీజేపీ దేశవ్యాప్తంగా ఈ పేరుతో కార్యక్రమాలు చేపట్టింది. అయితే, ఈసారి మోదీ పర్యటన కేవలం రాజకీయ సభకే పరిమితం కాలేదు. ఆయన



## పేలిన మందుపాతర..!!

**ముగ్గురు జవాన్లు మృతి**

**రాయ్‌పూర్:** ఛత్తీస్‌గఢ్‌లో మందుపాతర పేలి ముగ్గురు జవాన్లు మృతి చెందారు. మరో జవాన్‌కు గాయాలయ్యాయి. కాంకేర్ జిల్లా చోటాబిటియా పోలీస్‌స్టేషన్ పరిధిలోని మార్కాబేడా అడవుల్లో జవాన్లు కూంబింగ్ చేస్తుండగా.. రోడ్డుపై మావోయిస్టులు అమర్చిన మందు పాతరను గుర్తించారు. దాన్ని తొలగిస్తుండగా పేలుడు సంభవించింది.

2

### సింగపూర్‌కు ఏపీ...
## ఉపాధ్యాయుల బృందం



ఏపీ ఉపాధ్యాయుల బృందం ఈ నెల 4 నుంచి 9 వరకు సింగపూర్‌లో పర్యటించనుంది. సింగపూర్ పర్యటనకు ఏపీలో 37 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు.

# ప్రధాని మోదీ సభ పేరు మార్పు..!!

**(మొదటిపేజి తరువాయి)** హైదరాబాద్‌లో సుమారు 8 వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఒక పక్క అభివృద్ధి పనులు జరుగుతున్నప్పుడు, 'ఆగ్రహం' అనే ప్రతికూల అర్థం వచ్చే పేరుతో సభ నిర్వహించడం సముచితం కాదని ప్రధానమంత్రి కార్యాలయం అభిప్రాయపడింది. సానుకూల దృక్పథంతో, అభివృద్ధి మంత్రంతో ప్రజల్లోకి వెళ్లాలని భావిస్తున్న తరుణంలో ఈ పేరు మార్పు తప్పనిసరి అయింది. ప్రధానమంత్రి కార్యాలయం ఆదేశాల మేరకు రాష్ట్ర బీజేపీ తక్షణమే స్పందించింది. అప్పటికే రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు నేతృత్వంలో 'జనాగ్రహ సభ' పేరుతో పోస్టర్లు, సోషల్ మీడియా ప్రచార చిత్రాలు సిద్ధమయ్యాయి. ఇప్పుడు వాటన్నింటినీ తొలగించి, కేవలం 'ప్రధాని మోదీ బహిరంగ సభ'గా వ్యవహరించాలని నిర్ణయించారు. కార్యకర్తలు ఇప్పుడు పాత పోస్టర్లను సవరించే పనిలో నిమగ్నమయ్యారు. ఇదిలావుంటే, మే 10వ తేదీన ప్రధాని మోదీ షెడ్యూల్ అత్యంత బిజీగా ఉండనుంది. మధ్యాహ్నం 3:00 గంటలకు ప్రధాని మోదీ బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు.



అక్కడే అధికారిక కార్యక్రమాల్లో పాల్గొని తెలంగాణకు కేటాయించిన పలు ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. సాయంత్రం 4:00 గంటలకు సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే భారీ బహిరంగ సభకు హాజరవుతారు. ఈ సభకు సంబంధించి రాష్ట్ర బీజేపీ నాయకత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు చేస్తోంది. బీజేపీ శ్రేణులు ప్రధాని ప్రసంగంపై ఆసక్తి తో ఎదురు చూస్తున్నారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే తెలంగాణపై భారతీయ జనతా పార్టీ కేంద్ర నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ సభ ద్వారా అటు అభివృద్ధిని, ఇటు రాజకీయ బలాన్ని చాటుకోవాలని బీజేపీ భావిస్తోంది. పరేడ్ గ్రౌండ్స్ సభకు భారీ ఎత్తున జనాన్ని సమీకరించి, దక్షిణ భారత్‌లో పార్టీ పట్టును నిరూపించుకోవాలని చూస్తోంది. పేరు మార్పు అనేది చిన్న పరిణామమే అయినప్పటికీ, అధికారిక పర్యటనల విషయంలో ప్రధానమంత్రి కార్యాలయం ఎంత నిశితంగా వ్యవహరిస్తుందో ఈ ఘటన స్పష్టం చేస్తోంది. ప్రధాని ప్రసంగంలో రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం చేసిన సాయంపై స్పష్టమైన ప్రకటనలు ఉండవచ్చని పార్టీ వర్గాలు ఆశిస్తున్నాయి.

### స్వచ్ఛ రథాలకు న్యాచురల్ స్టార్

## నాని సహాయం..

**(మొదటిపేజి తరువాయి)** మన బాధ్యత' అనే నినాదంతో పవన్ ఆలోచనల నుంచి స్వచ్ఛరథాలు పురుడుపోసుకున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో ఈ స్వచ్ఛరథాలు విప్లవాత్మక మార్పులు తెస్తున్నాయి. చెత్త నుంచి సంపద సృష్టి అనే యజ్ఞంలో గ్రామీణ ప్రజల్ని భాగస్వాముల్ని చేస్తూ దూసుకుపోతున్నాయి. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణను సులభతరం చేసేందుకు కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన స్వచ్ఛరథాల గురించి ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు అడిగిన వెంటనే తన వంతు సహాయ సహకారాలు అందించిన ప్రముఖ హీరో నానికి పవన్ కల్యాణ్ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. ఈ స్వచ్ఛరథాలు ఏప్రిల్ నెలలో రికార్డు స్థాయిలో సుమారు 19 లక్షల కేజీల పొడి చెత్త కొనుగోలు చేయడం ద్వారా రూ.3.32 కోట్ల విలువ గల నిత్యావసరాలను ప్రజలకి అందించాయని చెప్పేందుకు ఆనందిస్తున్నాం. గ్రామాల్లో పారిశుద్ధ్య ఉద్యమం పట్ల ప్రజల్లో పెంపొందుతున్న అవగాహనకు ఇది నిదర్శనం. భవిష్యత్ తరాలకు వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించేందుకు ప్రతి గురువారం పాఠశాలల వద్దకు ఈ స్వచ్ఛరథాలు వెళ్లి.. పొడి చెత్తకు బదులుగా పుస్తకాలు, స్టేషనరీ ఇచ్చే విధంగా చేసిన ఏర్పాటు సత్ఫలితాలను ఇస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడి స్వచ్ఛ భారత్, స్వచ్ఛాంధ్ర లక్ష్యాలను సాధించేందుకు ఈ స్వచ్ఛరథం కార్యక్రమాన్ని ప్రారంభించాం' అని డిప్యూటీ సీఎంవో ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది.

## 200 సీట్లలో గెలుస్తాం..!!

**(మొదటిపేజి తరువాయి)** పరిస్థితి ఉండదని, టీవీకే 180 నుంచి 200 సీట్లు గెలుస్తుందని చెప్పారు. ఎన్ని కల అనంతరం అన్నాడీఎంకే, ఎన్డీ యేతో పొత్తుకు అవకాశం లేదని స్పష్టం చేశారు. తమిళనాడు తదు పరి ముఖ్యమంత్రిగా విజయ్ 'విజ నరీ పాలన' అందించనున్నట్లు చె ప్పారు. విజయ్ అనేక అవాంతా రాలను ఎదుర్కొని ముందుకు ప్రయాణం సాగించారని, ఇందుకు తగిన ఫలితం మే 4న వస్తుందని అన్నారు.




**ఎగ్జిట్ పోల్స్ ఏం చెప్పాయంటే..** ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ డీఎంకే తిరిగి అధికారంలోకి రానుందని దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ జోస్యం చెప్పాయి. విజయ్ పార్టీ లాభపడు తుందని, అయితే భారీ విజయం సాధించే అవకాశం లేదని తేల్చిచెప్పాయి. రెండు ఎగ్జిట్ పోల్స్... యాక్సిస్ మై ఇండియా, టుడేస్ చాణక్య మాత్రం తమిళనాడులో కింగ్‌మేకర్‌గా టీవీకే నిలుస్తుందని జోస్యం చెప్పాయి. 98 నుంచి 120 నియోజకవర్గాల్లో టీవీకే గెలుస్తుందని యాక్సిస్ మై ఇండియా పేర్కొంది. 63 సీట్ల వరకూ టీవీకే గెలవచ్చని టుడేస్ చాణక్య తెలిపింది. అన్నాడీఎంకే సారథ్యంలోని ఎన్డీయే తమిళనాడులో అధికారంలోకి రాదని దాదాపు అన్ని ఎగ్జిట్ పోల్స్ తెలిపాయి. రాష్ట్రంలోని 234 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏప్రిల్ 23న ఒకే విడతలో పోలింగ్ జరిగింది. 85 శాతం పోలింగ్ నమోదైంది. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి.

## గత ఐదేళ్లలో గాడి తప్పిన విద్యారంగానికి ప్రక్షాళన

**(మొదటిపేజి తరువాయి)** ప్రణాళిక సత్ఫలితాలనిస్తూ.. ఫలితాల్లో మెరుగుదల కనిపించిందని చెప్పారు. "గత ఐదేళ్లలో గాడి తప్పిన విద్యారంగానికి ప్రక్షాళన జరిగింది. ఘన విజయం సాధించిన విద్యార్థులకు అభినందనలు. మంత్రి నారా లోకేశ్ వేసిన బాటలు నేడు విజయకేతనాలుగా మారాయి. ప్రభుత్వ బడుల్లోనే చేర్పించండి.. ఉజ్వల భవిష్యత్తుకు భరోసా పొందండి" అని మంత్రి అనిత పిలుపునిచ్చారు.

## ఉరుసు ఉత్సవాల్లో తీరని విషాదం..!!

### కళ్లముందే నీటమునిగి తల్లీబిడ్డల దుర్మరణం!

**కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని గుడికల్ గ్రామంలో గురువారం నాడు తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రసిద్ధ గుడికల్ దర్గా ఉరుసు ఉత్సవాల వేళ, సంతోషంగా వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన ఒక కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటపై కేసు నమోదు చేసిని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.**

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని గుడికల్ గ్రామంలో గురువారం నాడు తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రసిద్ధ గుడికల్ దర్గా ఉరుసు ఉత్సవాల వేళ, సంతోషంగా



వేడుకల్లో పాల్గొనేందుకు వచ్చిన ఒక కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లాకు చెందిన రజియా బేగం, తన ఏడేళ్ల కుమార్తె అఫ్రిన్ సహా ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ఉరుసు వేడుకల కోసం గుడికల్ చేరుకున్నారు. దర్గా దర్శనానికి వెళ్లే ముందు, కాలకృత్యాలు తీర్చుకుని కాళ్లు చేతులు కడుక్కునేందుకు వారు సమీపంలోని చెరువు వద్దకు వెళ్లారు. అయితే, చెరువులోకి దిగిన క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి తల్లి రజియా బేగం, చిన్నారి అఫ్రిన్ ఒక్కసారిగా లోతైన నీటిలోకి వెళ్లిపోయారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు తక్షణమే స్పందించి నీటిలోకి దూకారు. తల్లి రజియా బేగంను క్షేమంగా ఒడ్డుకు చేర్చి ప్రాణాలతో కాపాడగలిగారు. కానీ, చిన్నారి అఫ్రిన్ మాత్రం నీటి ప్రవాహంలో చిక్కుకుని గల్లంతయ్యింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని, గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. కళ్లముందే బిడ్డ నీటిలో మునిగిపోవడంతో తల్లిదండ్రుల ఆక్రందనలు మిన్నంటాయి. భక్తులతో కళకళలాడాల్సిన ఉరుసు ప్రాంగణం, ఈ ప్రమాదంతో ఒక్కసారిగా మూగబోయింది. ఈ ఘటన స్థానికంగానూ, ఉత్సవాలకు వచ్చిన భక్తుల్లోనూ తీవ్ర దిగ్భ్రాంతిని నింపింది. ఇందుకు సంబంధించి సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని సహాయకచర్యలు చేపట్టారు. ఈ ఘటపై కేసు నమోదు చేసిని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# అమరావతి అభివృద్ధిలో...
# మరో ముందడుగు..!!

**(మొదటిపేజి తరువాయి)** ఈ నిధులను మంజూరు చేసింది.

**టెండర్ల విధానం..** ఈ ప్రాజెక్టును 'డిజైన్ బిల్డ్ లంప్సమ్' పర్సంటేజ్ టెండర్ విధానంలో చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల నిర్మాణ సంస్థ ప్లానింగ్, డిజైనింగ్, ఎగ్జిక్యూషన్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించే అవకాశం ఉంటుంది. ఈ భారీ నిర్మాణ పనులకు సంబంధించి టెండర్ల ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (AGICL)ను ఏపీ ప్రభుత్వం ఆదేశించింది. ప్రాజెక్టు పర్యవేక్షణ, అమలు బాధ్యతలను ఏజీఐసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్‌కు అప్పగిస్తూ



ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

**ప్రాధాన్యం..** క్వాంటం వ్యాలీ ప్రాంతంలో ఈ టవర్లు రావడం వల్ల ఐటీ, పరిపాలన, వాణిజ్య రంగాలు మరింత వేగంగా వృద్ధి చెందే అవకాశం ఉంది. అమరావతిని గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దే క్రమంలో ఇవి ఐకానిక్ కట్టడాలుగా నిలవనున్నా యి. అమరావతి నిర్మాణ పనుల్లో వేగం పెంచిన ఏపీ ప్రభుత్వం రూ. 1208.41 కోట్లకు పైగా నిధులతో ట్విన్ ట వర్ల నిర్మాణానికి పచ్చజెండా ఊపడం రాజధాని ప్రాంతంలో రియల్ ఎస్టేట్, అభివృద్ధి పనులకు కొత్త ఊపునిస్తోంది.

# సంపాదకీయం

## మమతకు చుక్కెదురు..!

### ఎన్నికల సంఘం సర్క్యులర్‌కు 'సుప్రీం' ఓకే

### టీఎంసీ ఆందోళనలు నిరాధారం: ఈసీ

### ప్రజలకు అలర్ట్ .. భయపడాల్సిన అవసరం లేదు

పశ్చిమ బెంగాల్‌లో ఓట్ల లెక్కింపు వేళ టీఎంసీ అధినేత్రి, సీఎం మమతా బెనర్జీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఓట్ల లెక్కింపు సిబ్బందిని ఒకే వనరు (కేంద్ర ప్రభుత్వం) నుంచి ఎంపిక చేసుకునే అధికారం ఎన్నికల సంఘానికి ఉందని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. ఈ నేపథ్యంలో.. ఏప్రిల్ 13 నాటి ఈసీ సర్క్యులర్ తప్పని చెప్పలేమని స్పష్టం చేసింది. ఓట్ల లెక్కింపులో కేవలం కేంద్ర ప్రభుత్వ సిబ్బందిని మాత్రమే నియమిస్తూ ఈసీ తీసుకున్న



నిర్ణయాన్ని సవాలు చేస్తూ మమతా బెనర్జీ తొలుత కలకత్తా హైకోర్టుకు వెళ్లారు. అయితే, ఈసీ నిర్ణయంలో ఎలాంటి అక్రమం లేదని హైకోర్టు పేర్కొంది. దీన్ని సవాల్ చేస్తూ ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు. జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ప్రత్యేక ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది.

**టీఎంసీ ఆందోళనలు నిరాధారం: ఈసీ**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మిశ్రమంగా కౌంటింగ్ సిబ్బంది ఉంటారని తమ సర్క్యులర్‌లో స్పష్టంగా పేర్కొన్నట్లు ఈసీ.. ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లింది. రిటర్నింగ్ అధికారిగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి ఉంటారని, కౌంటింగ్ సిబ్బందిని నియమించే అధికారం ఆయనకు ఉంటుందని తెలిపింది. ఓట్ల లెక్కింపులో అక్రమాలు జరుగుతాయన్న టీఎంసీ ఆందోళనలు నిరాధారమని వాదించింది. ఆ సర్క్యులర్‌ను తుచ తప్పకుండా అమలుచేస్తామని సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది.

**ప్రజలకు అలర్ట్ .. భయపడాల్సిన అవసరం లేదు**

టీఎంసీ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదిస్తూ.. ఆ సర్క్యులర్ ఏప్రిల్ 13 నాటిదని.. అయితే, దాని గురించి తమకు ఏప్రిల్ 29న తెలిసిందన్నారు. ఆ సర్క్యులర్‌లో ఉన్నదిఉన్నట్లుగా అమలు చేయాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ క్రమంలోనే జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ స్పందిస్తూ.. ఆ సర్క్యులర్ అమలు కావాలని ఆశిస్తున్నట్లయితే.. అసలు కోర్టు ముందుకు ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. టీఎంసీ పిటిషన్‌ను తోసిపుచ్చుతూ.. ఈ వ్యవహారంలో తదుపరి ఆదేశాలు అవసరం లేదని స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో రెండు దశల్లో (ఏప్రిల్ 23, 29) అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహించారు. మే 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## పార్టీ మారిన ఎంపీపై రెండు ఎఫ్ఐఆర్‌లు...

### అరెస్టుకు అవకాశంతో అజ్ఞాతంలోకి

**ఆమ్ ఆద్మీ పార్టీని వీడి ఇటీవల బీజేపీలో చేరిన రాజ్యసభ ఎంపీ సందీప్ పాఠక్‌పై పంజాబ్‌లో రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. నాన్ బెయిలబుల్ వారెంట్ కింద ఈ కేసులు నమోదయ్యాయని తెలుస్తోంది.**

**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీని వీడి ఇటీవల బీజేపీలో చేరిన రాజ్యసభ ఎంపీ సందీప్ పాఠక్ పై పంజాబ్‌లో రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. నాన్ బెయిలబుల్ వారెంట్ కింద ఈ కేసులు నమోదయ్యాయని తెలుస్తోంది. పంజాబ్ పోలీసులు ఆయన ఇంటి వద్ద భద్రతను కట్టుదిట్ట చేయడంతో ఆయనను ఏ క్షణంలోనే అరెస్టు చేసే అవకాశం ఉందని చెబుతున్నారు.



**రహస్య ప్రదేశంలోకి...** మరోవైపు, శనివారం ఉదయం సందీప్ పాఠక్ ఢిల్లీలోని తన అధికార నివాసం వెనుక వైపు నుంచి కారులో ఎక్కి డ్రైవ్ చేసుకుంటూ వెళ్లిన దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమంలో వైరల్ అవుతున్నాయి. ఆయన తన ఫోన్ స్విచ్‌ఆఫ్ చేశారని, రహస్యప్రదేశానికి వెళ్లారని అంటున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీ లీగల్ సెల్ ఆయనను ఆదుకునేందుకు రంగంలోకి దిగినట్టు చెబుతున్నారు. ఏప్రిల్ 24న రాఘవ్ చద్దాతో పాటు పార్టీని వీడిన ఏడుగురు ఎంపీలలో సందీప్ పాఠక్ ఉన్నారు. ఈ పరిణామం జరిగిన కొద్ది రోజులకే ఆయనపై కేసులు నమోదు కావడం సంచలనమవుతోంది. కాగా, తమ పార్టీని వీడిని ఏడుగురు ఎంపీలు బీజేపీలో విలీనం కావాడం చట్టవిరుద్ధమని, ఈ విషయాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు దృష్టికి ఈనెల 5న తీసుకు వెళ్తానని పంజాబ్ సీఎం భగవంత్ మాన్ తెలిపారు. ఆప్ ఎంపీల ఉద్వాసనతో పంజాబ్ అసెంబ్లీలో స్వయంగా భగవంత్ మాన్ ప్రవేశపెట్టిన విశ్వాస తీర్మానం గెలిచింది. ఆమ్ ఆద్మీ పార్టీకి ఉన్న సపోర్ట్ చెక్కుచెదర లేదని, 2027లో ఇంతకంటే పెద్ద ప్రజాతీర్పును సాధిస్తామని సీఎం ధీమా వ్యక్తం చేసారు. పంజాబ్ అసెంబ్లీలో ఆమ్ ఆద్మీ పార్టీకి 94 మంది ఎమ్మెల్యేల బలం ఉండగా, కాంగ్రెస్‌కు 16, బీఎస్పీకి ఒక ఎమ్మెల్యే, సాద్‌కు ముగ్గురు, బీజేపీకి ఇద్దరు ఎమ్మెల్యేల బలం ఉంది. ఒక ఇండిపెండెంట్ కూడా ఎమ్మెల్యేగా ఉన్నారు

## సింగపూర్‌కు ఏపీ ఉపాధ్యాయుల బృందం

**ఏపీ ఉపాధ్యాయుల బృందం ఈ నెల 4 నుంచి 9 వరకు సింగపూర్‌లో పర్యటించనుంది. సింగపూర్ పర్యటనకు ఏపీలో 37 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు.**



**అమరావతి :** సింగపూర్‌కు ఏపీ ఉపాధ్యాయుల బృందం వెళ్లనుంది. ఈ నెల 4 నుంచి 9 వరకు సింగపూర్‌లో ఏపీ ఉపాధ్యాయుల బృందం పర్యటించనుంది. ఇప్పటికే సింగపూర్ పయనం కోసం ఉపాధ్యాయులు విజయవాడ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. సింగపూర్ పర్యటనకు ఏపీలో 37 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. సింగపూర్‌లో విద్యా విధానంపై ఉపాధ్యాయులు అధ్యయనం చేయనున్నారు. మిగిలిన ఉత్తమ ఉపాధ్యాయులను అధ్యయనం కోసం త్వరలో ఫిన్లాండ్‌కు పంపించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## వివాహా కార్యక్రమానికి
# మంత్రి సవితమ్మకు ఆహ్వానం

**గోరంట్ల మే 02 సంక్షేమ సాక్షి :** గోరంట్ల మాజీ కోఆప్షన్ సభ్యుడు షేక్ అజ్మతుల్లా తన కుమార్తె వివాహ కార్యక్రమానికి శనివారం పెనుగొండలోని మంత్రి కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవితమ్మను ఆహ్వానించారు.మే 17వ తేదీన గోరంట్ల మండలం గుమ్మయ్యగారి పల్లిలోని ఎంఎంఎస్ ఫంక్షన్ హాల్లో జరగనున్న వివాహ వేడుకలకు తప్పనిసరిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని మంత్రి సవితమ్మనుఆమెభర్తవెంకటేశ్వరరావును కోరారు.ఈ సందర్భంగా మైనార్టీ నాయకు లతో కలిసి మంత్రి నివాసానికి వెళ్లిన అజ్మతుల్లా ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ నబీ రసూల్, మైనార్టీ నాయకులు సుభాన్, ఉస్మాన్ ఖాన్, రఫీక్, మహబూబ్ బాషా, మజీద్, అన్వర్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.



## వాహన దారులు ప్రతి ఒక్కరూ...
# హెల్మెట్ ధరించి వాహనం నడపాలి

**ఎస్ఐ తిరుపాల్ నాయక్**

**వేంపల్లె మే 02 సంక్షేమ సాక్షి :** వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడపాలని ఎస్ఐ తిరుపాల్ నాయక్ తెలిపారు.సీఐ టి.నరసింహులు ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో వాహనాలు తనిఖీ నిర్వహించారు. లైసెన్స్ , ఇన్సూరెన్స్, హెల్మెట్ లేని వారికి జరిమానాలు విధించారు.అనంతరం ఎస్ఐ తిరుపాల్ నాయక్ వాహనదారులకు పలు సూచనలు చేశారు. వాహనదారులు ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. వాహనాల రికార్డులు తప్పనిసరిగా ఉంచుకోవాలని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, మైనర్ లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమన్నారు. అలాగే సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. వీటి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంటి నుంచి బయటకు వచ్చే సందర్భాల్లో వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళు శ్రీనాద్ రెడ్డి, బాబా పకురుద్దిన్ పాల్గొన్నారు.




## ఇస్మాయిల్ ను పరామర్శించిన
# వైసీపీ నేత తన్నీరు

**జగ్గయ్యపేట మే 02 సంక్షేమ సాక్షి :** పట్టణ ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వత్సవాయి మండలం దబ్బాకుపల్లి గ్రామానికి చెందిన సయ్యద్ ఇస్మాయిల్ ను శనివారం జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పరామర్శించారు.ఈ సందర్భంగా తన్నీరు మాట్లాడుతూ కొన్నిరోజుల క్రితం బంగారం పోయిన సంఘట నలో దబ్బాకుపల్లి గ్రామానికి చెందిన సయ్యద్ ఇస్మాయిల్ ను వత్సవాయి పోలీసులు అనుమానితుడిగా చేర్చి 3 రోజులు క్రితం వత్సవాయి పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లి అతను చేయని నేరాన్ని ఒప్పుకోవాలని ,అతనిపై వత్సవాయి ఎస్సై థర్డ్ డిగ్రీ ఉపయోగించి చిత్రహింసలకు గురి చేశారన్నారు.సయ్యద్ ఇస్మాయిల్ పై కేసు నమోదు చేయకుండా చట్టవిరుద్ధంగా 2 రోజులు పాటు వత్సవాయి పోలీస్ స్టేషన్ నందు, ఒకరోజు సర్కిల్ ఇన్స్ పెక్టర్ కార్యాలయంలో నిర్బంధించి శారీరకంగా హింసించారని, దానితో బాధితుని బంధువులు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నందు హేబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేయడంతో పోలీసులు అతన్ని వదిలేసారని నాగేశ్వరరావు తెలిపారు.వత్సవాయి పోలీసుల వలన అనారోగ్యానికి గురైన సయ్యద్ ఇస్మాయిల్ ను కుటుంబ సభ్యులు జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం పోలీస్ వ్యవస్థను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారని తన్నీరు ఆరోపించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.నాలుగు రోజుల పాటు పోలీస్ స్టేషన్ లో అక్రమంగా నిర్బంధించి హింసించిన వారిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.మాజీ సొసైటీ అధ్యక్షులు పండగ శ్రీను, మండల యువజన విభాగ అధ్యక్షులు కొట్టే నగేష్, జిల్లా డాక్టర్స్ విభాగ కమిటీ సభ్యులు సయ్యద్ అల్లావుద్దీన్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, నియోజకవర్గ ఐటీ విభాగ అధ్యక్షులు బండి రంజిత్ కుమార్, తదితరులు పరామర్శించారు.



## జనసేన సాధక్ లను బోగినేని కాశీరావు ను అభినందించిన
# ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు

**సీతారామపురం మే 02 సంక్షేమ సాక్షి:** ఉదయగిరి నియోజక వర్గంలో జనసేన సభ్యత్వాలు కనీసం 500 సభ్యతాలు చేసిన సాధక్ లను ఉదయగిరి నియోజకవర్గం లో



జనసేన సభ్యత్వాలు చేసేందుకు దోహద పడిన నా సేన కోసం నావంతు రాష్ట్ర కమిటీ మెంబెర్, ఉదయగిరి నాయకులు బోగినేని కాశీరావు ను ఎమ్మెల్సీ,జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు,జనసేన జాతీయ మీడియా ప్రతినిధి, ఏపీటిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ లు అభినందించి, పార్టీ ను అభివృద్ధి చేయాల్సిందిగా సూచించారని భోగినేని కాశిరావు తెలిపారు.పార్టీ అభివృద్ధి కి సూచనలు, నెలకొన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారన్నారు. కష్టపడే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, ధైర్యంగా ముందుకు వెళ్లి పార్టీ అభివృద్ధికి దోహదం చేయాలని సూచించారన్నారు.

# ఆలమూరు సర్కారు బడిలో మెరిసిన ప్రతిభా జ్యోతులు

## టాప్ మార్కులతో మెరిసిన విద్యార్థినులకు ఘన సన్మానం - ఎంపీడీవో రాజు ప్రశంసలు, నగదు బహుమతి

**కోనసీమ/ఆలమూరు మే 02 సంక్షేమ సాక్షి:** ఆలమూరు ప్రభుత్వ పాఠశాలలు కూడా అత్యుత్తమ ఫలితాలు సాధించగలవని మరోసారి నిరూపితమైంది. ఆలమూరు బొబ్బా జయశ్రీ బాలికోన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థినులు పదవ తరగతి ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి అందరి ప్రశంసలు పొందారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో ఘన సత్కార కార్యక్రమం నిర్వహించారు.ఈ ఏడాది పరీక్షల్లో 592 మార్కులు సాధించి నియోజకవర్గ ప్రథమురాలిగా నిలిచిన వి. గాయత్రి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆమెతో పాటు 550కు పైగా మార్కులు సాధించిన 14 మంది విద్యార్థినులను శాలువాలు కప్పి, మెమొంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు కూడా కార్పొరేట్ స్థాయి ఫలితాలు సాధించడం గర్వకారణమని అన్నారు. ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల కలిసివస్తే ఏ లక్ష్యమైనా సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. పదో తరగతి అనంతరం ఇంటర్మీడియట్ దశ ఎంతో కీలకమని, ఈ రెండు సంవత్సరాలు భవిష్యత్తును నిర్ణయించే సమయమని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.నియోజకవర్గ ప్రథమురాలిగా నిలిచిన గాయత్రికి ఎంపీడీవో రాజు రూ.5,000 నగదు బహుమతిని అందజేయడం విశేషం. ఈ విజయానికి ప్రధాన కారణమైన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. ఉమను కూడా ప్రత్యేకంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఈదల రాంబాబు, ఈదల నల్లబాబు, కేతా రాంబాబు, పీఎంసీ చైర్మన్ శ్రీమతి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ వెంగళరావు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు దశదిన కర్మ కార్యక్రమంలో
# జనసేన నాయకులు చలపతి

**వేంపల్లె మే02 సంక్షేమ సాక్షి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు దశదిన కర్మ కార్యక్రమంలో జనసేన నేత పోతిరెడ్డి చలపతి పాల్గొన్నారు. శనివారం హైదరాబాద్ నగరం, జుబ్లీహిల్స్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వేంపల్లె మండలం , ఇడుపులపాయ మాజీ సర్పంచ్, జనసేన నాయకులు పోతిరెడ్డి చలపతి పాల్గొన్నారు. అలాగే వీరి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని ప్రార్థించారు. అనంతరం పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను కలిశారు.



# శ్రీశైలంలో చలివేంద్రాలు ఏర్పాటు

**శ్రీశైలం(దేవస్థానం) మే 02 సంక్షేమ సాక్షి :** శ్రీశైలంలో భక్తుల సౌకార్యార్థం దేవస్థానం పలుచోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేసింది.దేవస్థానశీ వైద్యశాల ఎదురుగా ఏర్పాటు



చేసిన చలివేంద్రాన్ని శనివారం కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ వేసవి తీవ్రత కారణంగా దేవస్థానం ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ చలివేంద్రాల లో చల్లని మంచినీటితో పాటు మజ్జిగ కూడా భక్తులకు అందజేయడం జరుగుతోందన్నారు. అదేవిధంగా కరివేన సత్రం, ఆర్టీసి బస్టాండు, సిద్ధరామప్ప వాణిజ్య సముదాయం, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మొదలైన చోట్ల కూడా ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు.ఈ చలివేంద్రాలలో శివసేవకుల స్వచ్ఛంద సేవలను వినియోగించుకోడంజరుగుతోందన్నారు.దేవస్థానం సూచనల మేరకు పలు సత్రాల వారు కూడా ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తులందరికీ కూడా ఈ చలివేంద్రాలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. నరసింహారెడ్డి, శివ సేవకుల విభాగపు పర్యవేక్షకులు టి.హిమబిందు, అన్నప్రసాద వితరణ విభాగపు పర్యవేక్షకులు పి.దేవిక తదితర సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రజల్లోకి చేరని ప్రచారం

**జన విజ్ఞాన వేదిక చైతన్య పరచడంలో విఫలం**

**కాగితాలకే పరిమితమైన అవగాహన.. నామమాత్రంగానే కార్యక్రమాల నిర్వహణ**

**నెల్లూరు/ కావలి మే 02 సంక్షేమ సాక్షి:** సమాజంలో మూఢనమ్మకాలను పారద్రోలి, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని చెప్పుకునే జన విజ్ఞాన వేదిక




ఆశించిన స్థాయిలో ప్రజలను చైతన్య పరచడంలో విఫలమవుతోంది. ఇటీవల వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలు కేవలం ఫోటోలకు, పత్రికా ప్రకట నలకు మాత్రమే పరిమితమవుతున్నాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



**జన బాహుళ్యంలోకి వెళ్లని నినాదం:** పట్టణాల్లోని కూడళ్లలో పట్టుమని పదిమంది కలిసి కరపత్రాలు పట్టుకుని ఫోటోలు దిగడం వల్ల సామాన్య ప్రజల్లో ఎలాంటి మార్పు రావడం లేదు. క్షేత్రస్థాయిలో గ్రామాల్లోకి వెళ్లి ప్రజలతో మమేకం కావడంలో నిర్వాహకులు వెనుకబడి ఉన్నారు.

**నామమాత్రపు ప్రచారం:** పంపిణీ చేస్తున్న కరపత్రాల్లోని అంశాలు సామాన్యులకు అర్థమయ్యే రీతిలో కాకుండా, కేవలం అక్షరాస్యులకు మాత్రమే అర్థమయ్యేలా ఉంటున్నాయి. శనివారం పట్టణంలో వారు చేసిన ఓ ప్రదర్శన కూల్ డ్రింక్స్ వద్దు సహజ పానీయాలే ముద్దు అంటూ చేసిన ఓ ప్రదర్శన కేవలం చెప్పుకోవడానికి బాగుంటుంది ఆచరణలోకి రాదు అనే విమర్శలు ఎదుర్కొన్నారు... అసలే వేసవికాలం మండుతున్న ఎండకు చల్లటి పానీయాలతో ఉపశమనం పొందే చాలామంది ఈ ప్రదర్శన చూసి నిర్విరిపోయారట.. అలా అనుకుంటే ఇంట్లో రిఫ్రిజిరేటర్ ను పెట్టుకోవడం ఎందుకు అంటూ అక్కడక్కడ విమర్శలు వచ్చాయి... ముందు వారు పాటించిన తర్వాత మాకు చెప్పుంటే బాగుండేది అని మాటలు కూడా లేకపోలేదు.. ఇక జన విజ్ఞాన వేదిక చేసే కార్యక్రమాలు నిరక్షరాస్యులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో వీరి ప్రభావం శూన్యం.

**స్పష్టత కరువు:** ప్రస్తుతం సమాజంలో మారుతున్న టెక్నాలజీ ద్వారా వస్తున్న కొత్త రకం మూఢనమ్మకాలను అరికట్టడంలో జన విజ్ఞాన వేదిక పాత పద్ధతులనే నమ్ముకోవడం వారి వైఫల్యానికి అద్దం పడుతోంది.

**మేధావుల విశ్లేషణ:** సంస్థ ఉనికిని చాటుకోవడానికి చేసే ప్రయత్నాలు కాకుండా నిజంగా ప్రజల్లో మార్పు తీసుకురావాలంటే వినూత్న ప్రచార పద్ధతులు అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు. కేవలం కమిటీల నియామకం, వార్షిక సమావేశాలకే పరిమితం కాకుండా, సమాజంలోని మూలాల్లోకి చొచ్చుకుపోవాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత తీరు చూస్తుంటే జన విజ్ఞాన వేదిక తన లక్ష్యానికి ఆమడ దూరంలో ఉన్నట్లు కనిపిస్తోంది.

## కన్నుల పండుగలా వెయ్యినూతలకోన
# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణోత్సవం

**వేంపల్లె మే 02సంక్షేమ సాక్షి :** జిల్లా లోనే ప్రసిద్ధి చెందిన వెయ్యి నూతల కోనలో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో నిర్వహించే స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి కళ్యాణోత్సవం, చక్రస్నానం కన్నుల పండువగా నిర్వహించామని ఆలయ వంశపారంపర్య ధర్మకర్త పిన్నపాటి నరసింహ హరిప్రసాద్ తెలిపారు. ఇందులో భాగంగా ఆలయ వంశపారంపర్య అర్చకులు ధర్మశేఖరాచార్యుల నేతృత్వంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి వేదమంత్రోచ్చారణతో మంగళ వాయిద్యాల నడుమ కల్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఏప్రిల్ 30వ తేది ప్రారంభమైన స్వామివారి బ్రహ్మోత్సవాలు శనివారం నిర్వహించిన కల్యాణోత్సవం, చక్రస్నానంతో ఘనంగా ముగిశాయని తెలిపారు. ఉత్సవాల్లో ప్రతిరోజు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి ఉదయాన్నే పంచామృతాభిషేకం, కుంకుమార్చన, వేదపారాయణం,మహా మంగళహారతి తదితర విశేష పూజలు నిర్వహించామన్నారు. అనంతరం ప్రత్యేక వెండి కవచంతో విశేషంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.స్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. దాతలు ముందుకు వచ్చి పెద్ద ఎత్తున భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. క్షేత్రంలో ప్రతి రోజు సాయంత్రం వివిధ వాహనాలపై స్వామివారు విహరించారని తెలిపారు.ఈ ఉత్సవాలకు పెండ్లిమర్రి ఎస్ఐ తమ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కల్యాణోత్సవంలో వేల సంఖ్యలో భక్తులు పాల్గొని తిలకించారన్నారు.ఈ క్షేత్రంలో వైశాఖ పౌర్ణమి, బ్రహ్మోత్సవాలు ప్రత్యేకమని లక్షలాది మంది పాల్గొని స్వామివారి ఉత్సవాలు తిలకిస్తారని తెలిపారు.



సంక్షేమ సాక్షి
తెలుగు దినపత్రిక
ఆదివారం 03 మే, 2026

### సుమన్విత పుట్టిన రోజు సందర్భంగా

# వృద్ధులకు అన్నదానం

**యాడికి మే 02 సంక్షేమ సాక్షి :** మండలంలోని రాయలచెరువు గ్రామంలో గల లీలావతి వృద్ధాశ్రమం నందు శనివారం దాతలు అన్నదాన కార్యక్రమం నిర్వహించాలని ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. రాయలచెరువు గ్రామంలో గల న్యూ వికాస్ స్కూల్ కరస్పాండెంట్ నల్లబోతుల రామకృష్ణ, రజిత దంపతుల కూతురు సమన్విత పుట్టినరోజు సందర్భంగా రాయలచెరువులోని లీలావతి వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేయటం జరిగినది. అనంతరం వృద్ధుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి వృద్ధుల అశీర్వాదం తీసుకోవటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి అనిత, డ్రైవర్ రాముడు, రామాంజినమ్మ , జయమ్మ, సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.





# రాధిక గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థుల ప్రతిభ

**విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు మే 02 సంక్షేమ సాక్షి:** తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్ష ఫలితాల్లో మణుగూరు, ఏడూళ్ల బయ్యారం ప్రాంతాలకు చెందిన రాధిక గ్రూప్ ఆఫ్ స్కూల్స్



విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారు. శనివారం ప్రజా భవన్ ( ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం)లో అత్యున్నత మార్కులతో మెరిసిన విద్యార్థులను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు విద్యార్థులను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లింగాల కల్పితరెడ్డి 586/600, జి. నక్షత్ర కృతి 577, బి. ధనలక్ష్మి 576/600, పి. మురళీకృష్ణ 572/600, సాయి సుజిత్ 572/600, శామ్యూల్ 564/600, మహమ్మద్ పాషా 564/600, అశ్వత్ సాయి 564/600, డి. హరిణి 560/600 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబర్చారు. అదేవిధంగా 500 పైగా మార్కులు సాధించిన 45 మంది విద్యార్థులను కూడా అభినందించారు. విద్యార్థుల కష్టపడి చదవడం, ఉపాధ్యాయుల నిరంతర మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల ప్రోత్సాహం కలిసి ఈ విజయానికి కారణమయ్యాయని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ప్రతిభను కనబరచాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా రాధిక గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు ప్రత్యేక అధ్యయన ప్రణాళికలు, అదనపు తరగతులు, క్రమశిక్షణతో కూడిన బోధనా విధానం అమలు చేస్తున్నామని తెలిపారు. నాణ్యమైన విద్యతో పాటు పోటీ తత్వం, విలువల దిశగా పాఠశాల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. ఫలితాలు వెలువడిన వెంటనే పాఠశాలలో ఆనందోత్సవాలు వెల్లువిరిసాయన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, మాజీ శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, పాఠశాల డైరెక్టర్లు సి హెచ్ జయసిం హారెడ్డి, జి సంపత్ రెడ్డి, బద్ధం శ్రీనివాస్ రెడ్డి, పగడాల సతీష్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎం . నరేష్, ఇంచార్జీలు ఉష, కీర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తాతయ్యగుంట గంగమ్మ జాతరకు ఆహ్వానం

**తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ను కలిసిన ఆలయ కమిటీ**

**అమ్మవారి జాతర విశిష్టతను వివరించిన చైర్మన్ మహేష్ యాదవ్**

**జాతర ఏర్పాట్లపై ఆరా తీసిన డాలర్స్ దివాకర్ రెడ్డి**

**సంపూర్ణ సహకారం అందిస్తామన్న భరోసా**

**తిరుపతి మే 02సంక్షేమ సాక్షి :** తిరుపతి ప్రజల ఆరాధ్య దైవం, ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తాతయ్యగుంట గంగమ్మ తల్లి జాతర మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సర్వసన్నద్ధమవుతోంది. ఈ క్రమంలో జాతర ఆహ్వాన పత్రికను తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ మరియు తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి కి అందజేశారు. ఆలయ ఛైర్మన్ మహేష్ యాదవ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, జాతర విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ జాతర ఆహ్వాన పత్రికను ఛైర్మన్ దివాకర్ రెడ్డి కి అందజేశారు. రానున్న రోజుల్లో అత్యంత వైభవంగా జరగనున్న ఈ జాతర మహోత్సవానికి తప్పక విచ్చేసి, గంగమ్మ తల్లి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఆహ్వానాన్ని సంతోషంగా స్వీకరించిన డాలర్స్ దివాకర్ రెడ్డి జాతర ఏర్పాట్లపై అధికారులతో ఆరా తీశారు. తిరుపతి ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో కొలిచే గంగమ్మ తల్లి జాతరను ఘనంగా నిర్వహించడం మన బాధ్యత. అమ్మవారి ఆశీస్సులు తిరుపతి నగరంపై ఎల్లప్పుడూ ఉండాలి. జాతర నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా, ఘనంగా జరిపేందుకు నా వంతు సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది అని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ డాక్టర్ ఎన్.వి. శ్రీకాంత్ బాబు, సీపీఓ దేవికుమారి, దేవస్థాన పాలకమండలి సభ్యులు ఇతర నాయకులు పాల్గొన్నారు.



## టీటీడీ ఈఓతో తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి భేటీ



**తిరుపతిమే 02 సంక్షేమ సాక్షి :** టీటీడీ కార్యనిర్వహణాధికారి (ఈఓ) ముద్దాడ రవిచంద్రను తుడా ఛైర్మన్, టీటీడీ ఎక్స్ అఫిషియో సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. టీటీడీ పరిపాలన భవనంలోని ఈఓ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో, తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ఈఓకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం, తిరుపతి నగర అభివృద్ధికి సంబంధించి పలు కీలక అంశాలపై ఇద్దరూ చర్చించారు.

## అధికారులు, ప్రజాప్రతినిధులు

# సమన్వయంతో పనిచేయాలి

**నియోజక వర్గానికి కోట్ల రూపాయల నిధులు తీసుకు వస్తున్నా..!... ప్రతి కుటుంబంలో వెలుగులు నింపేందుకు కృషి చేయాలి**

**క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించాలి...అధికారులతో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశం -ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు మే 02 సంక్షేమ సాక్షి:** పినపాక నియోజకవర్గంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు



సమన్వయతో పనిచేస్తే నియోజకవర్గ అభివృద్ధి జిల్లాలో నెంబర్ వన్ స్థానంలో ఉంటుందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో గల డివి ఫంక్షన్ హాల్లో 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ముందుగా అధికారులు ఎమ్మెల్యే పాయం వేంకటేశ్వర్లుకు పుష్పగుచ్ఛాలు అందించి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం హాల్లో ఐసిడిఎస్, అగ్రికల్చర్, వైద్య శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. అనంతరం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అధికారులు పాలకులు ప్రజలకు జవాబు దారిగా ఉండాలని పట్టణం, గ్రామాలలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం దిశగా పని చేయాలన్నారు. ప్రతి కుటుంబంలో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తూ గ్రామ స్థాయి నుండి మండలాల స్థాయి వరకు శానిటేషన్, తాగునీరు, విద్య, వైద్యం వంటి రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజంగా అర్హులైనవారికి చేరుతున్నాయా అనే దానిపై అధికారులు క్రమం తప్పకుండా క్షేత్రస్థాయిలో మానిటరింగ్ చేసి అర్హులైన పేదలకు అందించాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళికలతో ముందుకు సాగాలని సూచించారు. అభివృద్ధికి సంబంధించిన ఫైల్స్ ను



పెండింగ్ లో పెట్టకుండా వేగంగా క్లియర్ చేయాలని స్పష్టం చేశారు.

**కొత్త రేషన్ కార్డులు మంజూరు:** కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్తగా 8 వేల మందికి రేషన్ కార్డులు మంజూరు చేశామని తెలిపారు. వారికి కూడా సన్న బియ్యం అందుతున్నాయన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం అందిస్తుందన్నారు. అంతే కాకుండా నియోజకవర్గంలో ఆరు గ్యారెంటీలు ప్రతి కుటుంబానికి చేరుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. మొదటి విడతగా 4500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామన్నారు. రెండవ విడత 3500 ఇండ్లు మంజూరై అర్హులైన వారికి ఇచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. నియోజకవర్గంలో 44153 మంది కుటుంబాలకు కరెంట్ బిల్లు జీరో వస్తుందని గుర్తు చేశారు. ప్రతి మహిళ కళ్ళలో ఆనందం చూడడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు.

**ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ధరించాలి:** హెల్మెట్ లేకుండా ప్రయాణించడం ప్రాణాంతకమని మణుగూరు సిఐ పాటి నాగబాబు హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల్లో కుటుంబాలే దెబ్బతింటున్నాయని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం ద్వారా రోడ్డుభద్రతపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. సైబర్ క్రైమ్ పట్ల బ్యాంక్ లింకేజీ ఉన్న స్మార్ట్ ఫోన్ వినియోగదారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. డ్రగ్ మహమ్మారి యువత జీవితాలను



చిన్నభిన్నం చేస్తుందని బానిసలు కాకుండా తల్లిదండ్రులు పిల్లల నడవడికలపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్ కు యువత బానిస అవుతారో అపుడే క్రైమ్ రేటు పెరుగుతుందని సూచించారు. అందరి సహకారంతో నిషేధిత మత్తు పదార్థాలను కట్టడి చేయాలని తెలియజేశారు.

**అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం కల్పించాలి:** గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్తరేషన్ కార్డులు, డైట్ చార్జీల పెంపు, ఇందిరమ్మ ఇళ్లు,రూ.500 గ్యాస్ సిలిండర్, ఇందిరా మహిళా శక్తి వడ్డీరహిత రుణాలు, రేషన్లో సన్నబియ్యం, రైతు భరోసా,రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంవంటి పథకాలు ప్రజలకు అందుతున్నాయని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ రూ.8లక్షల 9 వేల కోట్లు అప్పుచేశారు. వాటికి నెలనెలా వడ్డీ కట్టుకుంటూ సంక్షేమ పథకాలకు నిధులు విడుదల చేస్తున్నారని కొనియాడారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన పెంచి, అభివృద్ధికార్యక్రమాల్లో భాగస్వామ్యం కల్పించాలని సూచించారు. టెన్త్, ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు రాష్ట్ర స్థాయిలో అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించారని అభినందించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని మండలాల స్పెషల్ అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, మున్సిపల్ కమిషనర్, ఆబ్కారీ, పోలీసు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నియోజకవర్గ, మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 29, నా జీవితంలో నేను మర్చిపోలేని రోజు

**ఏపీ గిరిజన సలహా మండలి సభ్యులు సుబ్బయ్య**

**శ్రీకాళహస్తి మే0 2 సంక్షేమ సాక్షి:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన, ఐటీ మరియు విద్యాశాఖ నారా లోకేష్ సమక్షంలో, తెలుగుదేశం



పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సూచనలతో, శ్రీకాళ హస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆశీస్సులతో బుధవారం ఉదయం 11 గంటలకు విజయవాడ మంగళగిరి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి అనంతరం జాతీయ-రాష్ట్ర స్థాయి నాయకత్వ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నానని, తనకు ఇంతటి అవకాశం కల్పించిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు, వార్డు కూటమి నాయకుల కు, తన చిన్ననాటి స్నేహితులకు,మంచి కోరుకునే అభిమానులకు ఆజన్మాంతం రుణపడి ఉంటానని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి పోరాటాలు చేస్తానని తెలియజేశారు.

# దొంగతనం కేసులో ఇద్దరు అరెస్ట్

**కేసు నమోదు, కోర్టుకు రిమాండ్ చేసిన పోలీసులు,సిఐ రవీందర్**

**మహబూబాబాద్ మే 02 సంక్షేమ సాక్షి:** బయ్యారం, మండల కేంద్రంలోని జగ్గు తండా పంచాయతీ పరిధిలో దొంగతనం కేసులో ఇద్దరిని అరెస్టు చేసి వారి నుండి బంగారం స్వాధీనం చేసుకొని కోర్టుకు రిమాండ్ చేసినట్లు సీఐ రవీందర్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం కొమ్మర విజయ తాళం వేసిన ఇంటిలో అదే గ్రామానికి చెందిన కుమ్మరి అరుణ్ కుమ్మరి సాయి ఇద్దరు వ్యక్తులు ఏప్రిల్ నెల 28న అర్ధరాత్రి సమయంలో ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలోని బంగారు ఆభరణాలు దొంగిలించినట్లు తెలిపారు .బాధితుల ఫిర్యాదు ఎస్సై ప్రశాంత్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా నిందితులను పట్టుకుని దొంగిలించిన బంగారం లో, పదిహేను గ్రాముల బంగారాన్ని మహబూబాబాద్ సాయి రామ్ అనే వ్యక్తికి 70వేలరూపాయలకు అమ్మి, వచ్చిన డబ్బులు ఖర్చు చేసినట్లు తెలిపారు. శనివారం జగ్గు తండా ఎక్స్ రోడ్ వద్ద ఎస్ ఐ తమ సిబ్బంది తో పోలీసు వాహనాలు తనిఖీ చేస్తుండగా వారిని అదుపులోకి తీసుకొని నిందితుల నుండి 20 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను న్యాయస్థానం ముందు హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాపారావు, శ్రీనివాస్, కోటేష్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రారంభమైన తాత్త్విక బాలవికాస్ వేసవి శిక్షణా శిబిరం

**పిఠాపురం మే 02 సంక్షేమ సాక్షి :** బాల్యం నుండి ఆధ్యాత్మిక తత్వాన్ని అభ్యసించడం ద్వారా బాలలు బాల తాత్విక శాస్త్రవేత్తలుగా పరిణమిస్తారని పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా సద్గురువర్యులు అనుగ్రహ భాషణం చేశారు. శనివారం 2-5-26, ఉదయం 10 గంటలకు పిఠాపురం స్థానిక శ్రీ విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠంలో తాత్విక బాలవికాస్ వేసవి శిక్షణ శిబిరం ప్రారంభోత్సవ సభ ఎంతో ఘనంగా జరిగింది. మే 2వ తేదీ నుండి 9వ తేదీ వరకు నిర్వహించబడే ఈ శిక్షణా శిబిరం పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా సద్గురువర్యుల దివ్య హస్తాలమీదుగా జ్యోతి ప్రకాశనంతో ప్రారంభమైనది. ఈ సందర్భంగా పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా సద్గురువర్యులు ప్రసంగిస్తూ తాత్విక బాలవికాస్ ద్వారా శిక్షణ పొంది, కాలాన్ని సద్వినియోగ పరుచుకుంటూ జీవితాశయాన్ని సాధించడానికి ప్రయత్నం సాగిస్తే, ప్రతి ఒక్కరూ జీవితంలో ఉన్నత స్థితిని సాధించగలరని అన్నారు. ప్రతి సంవత్సరం పీఠం ద్వారా నిర్వహిస్తున్న ఈ తాత్విక బాలవికాస్ వేసవి శిక్షణ శిబిరంలో విజ్ఞానం, వినోదం, విహారం, నూతన ఉత్సాహం, బహుముఖ వికాసాలను ఈ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు పొంది, వారి విద్యాభ్యాసంలో ఎంతో పురోగతి సాధిస్తున్నారని తెలిపారు. సెలవులను వృథాగా కాలయాపన చేయకుండా తమలోని నైపుణ్యాలను వెలికి తీసుకునే విధంగా కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఉన్నతమైన ఆశయాలు ఏర్పరచుకుని, పోటీతత్వంతో ఉన్న ఈనాటి ప్రపంచంలో




లక్ష్యాన్ని సాధించే దిశగా కృషితో ఋషిగా పరిణతి సాధించాలని అన్నారు. మంచి పనులు చేయడానికి ఎన్నో అడ్డంకులు ఏర్పడతాయి, చెడ్డ పని చేయాలంటే చాలా సులభం, అయినా కానీ మంచి లక్షణాలు ఏర్పరచుకుని, తాత్విక జ్ఞానంతో ఉత్తమ పౌరులుగా ఎదగడానికి తాత్విక బాలవికాస్ ఉపకరిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. ఉమర్ ఆలీషా పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ హుస్సేన్ షా మాట్లాడుతూ శిల్పి ఒక రాయిని శిల్పంగా మార్చినట్లు గురువులు విద్యార్థులలోని చెడు గుణాలను తొలగించి, ఉన్నత విద్యావేత్తలుగా తీర్చిదిద్దుతారని, ఆ అవకాశం తాత్విక బాలవికాస్ ద్వారా ఏర్పడుతుందని అన్నారు. మరొక అతిథి హ్యాండ్ రైటింగ్ నిపుణులు కె. వి. ఎస్. ఎస్. ఎన్. ప్రసాద్ మాట్లాడుతూ ఈ పీఠం నిర్వహించే వేసవి శిబిరం ఎంతో వినూత్నమైన శైలిలో నిర్వహించబడుతూ, బాలలలోని అంతర్గత ప్రజ్ఞను వెలికి తీసే విధంగా ఎన్నో కార్యక్రమాలు రూపొందిస్తున్నారని కొనియాడారు. మరొక అతిథి రిటైర్డ్ ప్రిన్సిపల్ పైండా శ్రీనివాసరావు మాట్లాడుతూ గురు విశిష్టతను తెలిపారు. రిటైర్డ్ తెలుగు పండిట్ తటవర్తి సుబ్బారావు ఒక విశిష్టమైన పద్యాన్ని ఆలపించి దానిని వివరించారు. పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు మాట్లాడుతూ పీఠం నిర్వహించే కార్యక్రమాల్లో బాలవికాస్ ప్రముఖమైనదని, విద్య యొక్క విశిష్టతను తెలిపారు. బాల వికాస్ బాలలు ఆలపించిన గేయంతో ప్రారంభమైన సభలో ముందుగా శిక్షణ నిర్వాహకులు ఏ.వి.వి. సత్యనారాయణ ఎనిమిది రోజులు శిబిరంలో జరగబోయే కార్యక్రమాలను సభకు వివరించగా, అవధాని యర్రంశెట్టి ఉమామహేశ్వర రావు సభా వ్యాఖ్యానం చేశారు. ఎమ్. సత్యనారాయణ వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో 130 మంది పిల్లలు, వారి తల్లిదండ్రులు, 20మంది మెంటార్లు, 20 మంది ట్రైనర్లు, ఎమ్.ఆర్.కె రాజు, రేకా ప్రకాశ్ తదితర పీఠం సభ్యులు పాల్గొన్నారు.

# ఈ-పాస్ పుస్తకాల పంపిణీ


**మహానంది ఏప్రిల్ 02 సంక్షేమ సాక్షి :** మండలంలోని బొల్లవరం గ్రామంలో శనివారం ఈ బిపాస్ పుస్తకాలను రెవెన్యూ యంత్రాంగం పంపిణీ చేశారు. మండల డిప్యూటీ



తహసిల్దార్( సర్వే విభాగం) కామేశ్వర్ రెడ్డి 934 భూమి యాజమాన్యపు హక్కు పత్రం (మీ భూమి మీ హక్కు) అనే టైటిల్ డిడ్ తో ఉన్నటువంటి ఈబి పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పంపిణీ చేస్తున్న పాస్ పుస్తకాల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే తమ దృష్టికి/ తహసిల్దార్ దృష్టికి తీసుకొని వస్తే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ప్రస్తుతం పంపిణీ చేసిన పట్టాదారు పాస్ పుస్తకాల్లో కొన్ని లోపాలు ఉన్నాయని రైతులు ఆరోపించగా త్వరలో వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ సురేంద్రనాథ్ రెడ్డి, మండల సర్వే సరిత, ఏఎస్ఓ శ్రీనివాసరెడ్డి, వీఆర్వోలు మాధవరావు, మోహన్, సురేంద్ర రెడ్డి, జూనియర్ సంతోష్ అసిస్టెంట్, బొలవరం గ్రామ సర్వేయర్ సాయిబాబా, టెక్నికల్ అసిస్టెంట్ మణికంఠ పలువురు వీఆర్వోలు సర్వేలు పాల్గొన్నారు. గోపవరం లో ఆదివారం పట్టాదారు ఈ బిపాస్ పుస్తకాలను రెవెన్యూ యంత్రాంగం పంపిణీ చేయనున్నట్లు తెలుస్తుంది.

# వైభవంగా కోదండ రాముని కళ్యాణం

**సీతారామపురం మే 02 సంక్షేమ సాక్షి:** మండలంలోని గుండుపల్లి గ్రామంలోని సీతా సమేత ప్రసన్న కోదండరామ స్వామి ఆలయంలో వార్షికోత్సవాలలో భాగంగా శనివారం



కోదండ రాముని కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. అల్పాహారం కాటసాని పాపులమ్మ, మధ్యాహ్నం చెవ్వ దుర్గారెడ్డి కుటుంబ సభ్యులు, సాయంత్రం కాటసాని తిరుపాల్ రెడ్డి లు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.నేడు (ఆదివారం) గ్రామ దేవత పోలేరమ్మకు సామూహిక పొంగళ్ళు కార్యక్రమం ఉంటుందని దేవస్థానం కమిటీ సభ్యులు తెలిపారు.

## నిరుపేదలకు అండగా...
# ఎడ్నమ్మ మెమోరియల్ ఫౌండేషన్

**ఉదయగిరి మే 02సంక్షేమ సాక్షి:** నెల్లూరు జిల్లా మరియు పరిసర ప్రాంతాల్లో నిరుపేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో





పలు సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమాలలో భాగంగా రోడ్డుమీద ప్రయాణిస్తూ ఇబ్బందులు పడుతున్న నిరుపేదలను గుర్తించి వారికి బియ్యం, నిత్యావసర సరుకులు మరియు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. అవసరంలో ఉన్న వారికి తక్షణ సహాయం అందించాలనే లక్ష్యంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆత్మకూరు పట్టణానికి చెందిన ఫౌండేషన్ ప్రతినిధి పి. ఎడ్వర్డ్ మాట్లాడుతూ, "మన చిన్న సహాయం కూడా వారి జీవితాల్లో పెద్ద మార్పుకు దారి తీస్తుంది. సమాజంలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయం చేయడానికి ముందుకు రావాలి" అని పిలుపునిచ్చారు. అలాగే "ఇవ్వడం పొందడం కంటే ఆశీర్వాదకరం" అనే సందేశాన్ని ఆయన గుర్తు చేశారు. ఇదే సమయంలో మార్కాపురం జిల్లా కనిగిరి మండలం చిన్న ఎడ్లపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో చిన్నారుల విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎడ్యుకేషనల్ కిట్లను పంపిణీ చేశారు. ప్రతి కిట్‌లో మూడు నోట్బుక్స్, ఒక ఎగ్జామ్ ప్యాడ్, ఒక వాటర్ బాటిల్ మరియు ఒక జ్యామెట్రీ బాక్స్ అందించారు. పాస్టర్ సాల్మన్ మరియు పాస్టర్ ఇర్మియా అభ్యర్థన మేరకు ఫౌండేషన్ వెంటనే స్పందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ సందర్భంగా పి. ఎడ్వర్డ్ మాట్లాడుతూ, "చిన్నప్పటి నుంచే పిల్లలు మంచి విద్యను అభ్యసిస్తే వారు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారు. విద్య ద్వారా సమాజంలో మార్పు తీసుకురావడం సాధ్యం" అని పేర్కొన్నారు. అదేవిధంగా ఫౌండేషన్ ద్వారా చిన్నారులకు స్కూల్ బ్యాగులు కూడా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలలో బ్రదర్ రవి, పాస్టర్ జయరావు మరియు ఇతర సభ్యులు పాల్గొని తమ వంతు సహకారం అందించారు. కార్యక్రమం మొత్తం సేవా భావాన్ని ప్రతిబింబిస్తూ, సమాజంలో ఉన్నవారికి సహాయం చేయాలనే బాధ్యతను ప్రతి ఒక్కరికీ గుర్తుచేసింది. స్థానికులు ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరుపేదలకు ఎంతో ఉపయుక్తమని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఫౌండేషన్‌ను కోరారు.

## జననగణనలో సమాచారాన్ని...
# పక్కాగా నమోదు చేయండి

**ఇంచార్జి కమిషనర్ శారదా దేవి**

**తిరుపతి మే 02సంక్షేమ సాక్షి :** జననగణన 2027 భాగంగా సేకరించే సమాచారం పక్కాగా ఉండేలా చూడాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి



అధికారులు, సిబ్బందికి సూచించారు. జనన గణన 2027 లో బాగంగా ఇంటింటి నుండి సమాచారాన్ని సేకరించే విధానాన్ని శనివారం ఆమె పరిశీలించారు. ఎన్యుమరేషన్ ఆప్ ద్వారా ఏయే వివరాలను ఎలా నమోదు చేస్తున్నారనే విషయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ నగరంలో జనన గణన ను పక్కాగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలుపారు. జననగనణ చేసేందుకు 625 మంది ఎన్యుమరేటర్లు, 71 మంది సూపర్ వైజర్లు, 21 మంది ఫీల్డ్ ట్రైనర్లు ఉన్నారని తెలిపారు. వారందరూ ఈ నెల 1 నుండి 30 వ తేదీ వరకు నగరంలోని ఇంటింటికి వెళ్లి సమాచారం సేకరిస్తారని తెలిపారు. ఈ జననగణన లో ఎక్కడా పొరపాట్లు జరగకుండా అన్ని వివరాలు యాప్ లో నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి మధుసూదన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు నరేష్, మోహన్, తదితరులు ఉన్నారు.

# కళ్యాణం.. కమనీయం..!

**అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం ...కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం ...కళ్యాణం చూసి తరించిన భక్తులు**

**పెదపూడి మే 02సంక్షేమ సాక్షి:** పంచభూతాల సాక్షిగా ఆకాశమంత పందిరిలో భూదేవంత పీటపై వేదమంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల నడుమ శ్రీ అలివేలు మంగ, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఏడు వారాల వెంకన్నగా భక్తులు కొలుచుకునే కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లలమామిడాడ సూర్యనారాయణ పురంలో శుక్రవారం రాత్రి వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణం కనులపండువగా జరిగింది. తెల్లవారు ఝామున తీర్థపు బిందెతో స్వామి ఆలయప్రవేశం చేసిన తర్వాత మేలుకొలుపు సేవతో మొదలై సప్తనదీజలాభిషేకము, పంచామృతాభిషేకము, నిత్యార్చన, మంగళశాసనము (హరతి), అనంతరం భక్తులకుదర్శనం. ఉదయం 8గంటలకు ద్వజారోహణం, విశేష హోమాలు, ఐశ్వర్యసిద్ధికి, మోక్షసిద్ధికి, సకల కార్య సిద్ధికి ప్రత్యేక పూజలు జరిపించబడ్డాయి. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త నల్లమిల్లి పద్మనాభ సత్యనారాయణ రెడ్డి శ్రీమతి మల్లిక ఆధ్వర్యంలో ధర్మకర్తల ఇంటి నుండి మంచి ముత్యాల తలంబ్రాలు, 9 రకాల పండ్లు, పుష్పాలను వూరేగింపుగా కళ్యాణ మండపం వద్దకు తీసుకువచ్చారు. రాత్రి 9 గం.లకు సంకల్పం ప్రారంభమైనది. రాత్రి 9.45 కు జీలకర్ర బెల్లం శిరస్సున ధరింపజేశారు. మధ్యాహ్నం 10.15 గంటలకు బ్యాండుమేళాలు, నృత్యగీతాది మంగళవాయిద్యాలు, కోలాటములు, తీన్మార్ వాయిద్యములు, బాణాసంచా కాల్పుల నడుమ ధర్మకర్త నల్లమిల్లి పద్మనాభ సత్యనారాయణ రెడ్డి శ్రీమతి మల్లిక, నల్లమిల్లి మోహన రామ





గంగాధర రెడ్డి శ్రీమతి అనంతలక్ష్మి దంపతులు యజ్ఞకర్తలుగా శ్రీ అలివేలు మంగ, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణం అత్యంత వైభవోపేతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆరవిల్లి సుందర రఘురామ్ మాట్లాడుతూ. స్వామిని దర్శించుకుని కోరిన కోరికలు సంవత్సరం లోపునే నెరవేరిన నిధర్శనాలు కొకొల్లలుగా ఉన్నాయని రోజురోజుకి స్వామి మహిమలు తెలుసుకుంటున్న భక్తులు దేశ, విదేశాల నుండి వచ్చి ఇక్కడ మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని తెలిపారు. కళ్యాణ తలంబ్రాలను శిరస్సున ధరించిన వారికి కొద్దికాలంలోనే కళ్యాణం జరుగుతుందని భక్తుల విశ్వాసం అని ఆయన వివరించారు. అనంతరం కళ్యాణాన్ని తిలకించిన భక్తులకు తలంబ్రాలను, మంచి ముత్యాలను, ప్రసాదాన్ని అందజేశారు. కళ్యాణాన్ని వీక్షించేందుకు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జుత్తుక సూర్య కుమారి, టి ఆర్ కె విద్యాసంస్థల చైర్మన్ డియర్ కే రెడ్డి శ్రీమతి చంద్రావతి ,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రామాయణంలేకపోతే ప్రపంచానికి
# ఆదర్శం లేదు

**కర్నూలు మే 02సంక్షేమ సాక్షి :** శ్రీమద్రామాయణం లేకపోతే ప్రపంచానికి ఒక ఆదర్శమేలేదని, అటువంటి రామాయణ పఠన, పారాయణ, అధ్యయనం సర్వమానవాలికి ఎంతో అవసరమని





ప్రముఖ ప్రవచనకర్త మధురవాచస్పతి శ్రీనివాస రామానుజ దాసు అన్నారు. కర్నూలు నగరంలోని శ్రీ భరతమాత దేవాలయంనందు సుంద రకాండ ప్రవచన సప్తాహంలో భాగంగా రెండవరోజు హనుమంతుని సేవాగుణం, ప్రతికూల పరిస్థితులకు తట్టుకుని పోరాడడం మొదలైన ఘట్టాలను వివరించారు. ప్రవచనకర్తను ముందుగా శేషవస్త్రము, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విష్ణుసహస్రనామ సాంస్కృతిక సమాఖ్య ఉపాధ్యక్షులు మల్లెల పెద్ద పుల్లారెడ్డి, భరతమాత సేవా సమితి అధ్యక్షులు సందడి మహేశ్వర్, వి.సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత డాక్టర్ కె. వి. సుబ్బారెడ్డి, కార్యదర్శి అయోధ్య శ్రీనివాసరెడ్డి, సహకార్యదర్శి తూముకుంట ప్రతాపరెడ్డి, కార్యవర్గ సభ్యులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.శివశంకర్ రెడ్డి, చంద్రారెడ్డి, నారాయణరెడ్డి,లావణ్య, అర్చకులు భరద్వాజ్ శర్మ,శకుంతల, పద్మావతి, కాత్యాయనీ, శ్రీలక్ష్మి, వసుంధరమ్మ, ప్రమీల, రత్నమ్మ తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రాణాలు తీసిన ఈత సరదా... ఇద్దరు బాలులు మృతి

**సైదాపురం మే 02 సంక్షేమ సాక్షి :** నెల్లూరు జిల్లాలో ఈత సరదా ఇద్దరూ పిల్లలను బలి తీసుకుంది రెండు కుటుంబాలలో గర్భశోకాన్ని మిగిల్చింది. నెల్లూరు జిల్లా సైదాపురం



మండలంలో విషాదం చోటు చేసుకుంది. పిల్లలకు వేసవికాలం సెలవులు రావడంతో సరదాగా స్నేహితులు కలిసి చెరువులోకి ఈతకు వెళ్లారు. చెరువులో పూడిక తీసిన గుంతలో పడి ఇద్దరు బాలురు మృతి చెందారు. మృతులు వాకాటి లక్కీ11 సంవత్సరాలు చల్లా చందు14 సంవత్సరాలు గా గుర్తించారు. అప్పటివరకు ఆడుతూ పాడుతూ కనిపించిన పిల్లలు విగత జీవులుగా మారడంతో సైదాపురం మండల కేంద్రంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఘటన స్థలానికి చేరుకున్న స్థానికులు విగత జీవులుగా పడిపోయి ఉన్నా పిల్లలు ఇద్దరినీ బయటకు తీసుకురావడం జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇంచార్జి ఎస్ఐ భవాని తెలిపారు.

## పూర్తైన తుంగభద్ర డ్యాం
# నూతన గేట్ల ప్రక్రియ

**నూతనంగా అమర్చిన 33 క్రస్ట్ గేట్లు**

**హర్షం వ్యక్తం చేస్తున్న ఆంధ్ర - కర్ణాటక - తెలంగాణా రైతన్నలు**

**హొళగుంద మే 02 సంక్షేమ సాక్షి:** ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ ప్రాంతాల ఉమ్మడి రైతులకు జీవనాడి గా ఉన్న తుంగభద్ర డ్యాం కు అటు డ్యాం అధికారుల ప్రత్యేక పర్యవేక్షణ లో



సంబంధిత కాంట్రాక్టు కంపెనీ ఇంజనీరింగ్ సిబ్బంది 33 నూతన క్రస్ట్ గేట్ల నిర్మాణ ప్రక్రియ పనులను పూర్తి చేశారు. దీంతో ఆంధ్ర - కర్ణాటక - తెలంగాణా రైతన్నలు , రైతు సంఘం నాయకులు డ్యాం పై ఆధారపడ్డ రైతులు అధికారుల తీరుపై హర్షం వ్యక్తం చేస్తూ, అభినందనలు తెలిపారు. 2024 వ సంవత్సరం ఆగస్టు 11వ తేదీన డ్యాంకు సంబంధించిన 19వ నంబరు గేటు తీవ్ర వరద తాకిడికి కొట్టుకుపోవడంతో అప్పట్లో కన్నయ్య నాయుడు నేతృత్వంలో జలాశయానికి సంబంధించిన గేట్లన్నీ మరమత్తుకు నోచుకున్నాయని ప్రస్తుతం ఉన్న గేట్లతో నీటిని నిల్వ చేసే పరిస్థితి లేదని తేల్చి చెప్పడంతో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు తుంగభద్ర జలాశయానికి సంబంధించిన 33 నూతన గేట్ల నిర్మాణ పనులు చేపట్టుటకు నిర్ణయం తీసుకున్నారు. గత ఏడాది డిసెంబర్ 24వ తేదీ నుండి నూతన గేట్ల నిర్మాణ పనులు చేపట్టుటకు గుజరాత్ స్టిల్స్ కంపెనీకి సంబంధించిన యజమాని రిషికేశ్కు నిర్మాణ పనులు అప్పగించడంతో 4 నెలలలోనే జలాశయానికి సంబంధించిన నూతన గేట్ల నిర్మాణ ప్రక్రియ దాదాపు 90శాతం పనులు పూర్తికావడంతో ఇంజనీరింగ్ విభాగం, రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు. మిగిలిన 10 శాతం పనులలో భాగంగా గేట్లకు రంగులు, గేట్ల చివరి భాగాన ప్లాస్టిక్ రబ్బర్లను అతికించడం తదితర పనులను మరో 15 రోజులలో పూర్తిచేసి జలాశయం పైన ఆధారపడిన రైతాంగానికి సాగుకు నీరు అందించేందుకు కృషిచేయడం జరుగుతుందని టిబి బోర్డు అధికారులు, తెలిపారు. దీంతో ఈ సీజన్లో రైతులకు సకాలంలో వర్షాలు కురిసి డ్యాం పూర్తి స్థాయిలో నిండి, రైతులకు లాభాలను తెచ్చే రీతిలో పంటలు పండాలనీ రైతన్నలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.


# భక్తజన సంద్రమైన వాడపల్లి వెంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రం

**శనివారం ఎండను సైతం లెక్కచేయకుండా లక్షలాదిగా తరలివచ్చిన భక్తులు**

**ఏడు శనివారాలు ఏడు వారాల నోముతో ఆలయంలో భక్తుల పూజలు**

**కోనసీమ/ఆత్రేయపురం మే 02 సంక్షేమ సాక్షి:** కోనసీమ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి







ఆలయం శనివారం భక్తజన సంద్రమైంది. తెల్లవారుజామునే భక్తులు స్వామివారి దర్శనానికి క్యూ కట్టారు. ముఖ్యంగా ఏడు శనివారాల నోము ఆచరించే భక్తులతో, ఎండను సైతం లెక్కచేయక, వేలాది మంది భక్తులు గోవింద నామస్మరణతో స్వామివారిని దర్శించుకున్నారు. చారిత్రక క్షేత్రం, నిత్యం భక్తుల రద్దీతో, విశేష పూజలతో కళకళలాడుతోంది. సముద్రంలో అవతలి ఒడ్డు కనిపించనంతగా, వాడపల్లి క్షేత్రంలో భక్తుల రద్దీ ప్రభంజనంగా మారింది. తిరుమల తిరుపతి" తర్వాత అంతటి భక్తజన సందోహాన్ని చూడాలంటే అది వాడపల్లిలోనే చూడవచ్చు. భక్తులు ఏడు శనివారాలు నోము ఆచరించి స్వామివారికి 7 ప్రదక్షిణలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. ఎర్ర చందనంతో వెలసిన వెంకటేశ్వర



స్వామివారి నీ చూడడానికి భక్తులు లక్షలాదిగా తరలివచ్చారు. అర్చకులు ప్రత్యేక వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు వచ్చే భక్తులకు చలువ పందిర్లు , కూలర్లు, మజ్జిగ, చంటి పిల్లలకు బిస్కెట్లు పాలు ఏర్పాటు చేశారు. అలాగే భక్తులు ఆరోగ్యరీక్ష ఎలాంటి ఇబ్బందులు పడకుండా డాక్టర్లను ఏర్పాటు చేసి మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఆలయం సిబ్బంది మైకులలో ఎప్పటికప్పుడు భక్తులకు దొంగల పట్ల అవగాహన కల్పించారు. దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, పాలక మండలి సభ్యులు, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. ఆత్రేయపురం ఎస్ఐ ఎస్ రాము వారి సిబ్బందితో సహా ఆలయ పరిసరాలు పర్యవేక్షిస్తూ భక్తులకు భద్రత కల్పించారు.

# నీట్ పరీక్షకు సర్వం సిద్ధం

**- జిల్లాలో 8 కేంద్రాలు, 3,616 మంది అభ్యర్థులు హాజరు**

**అనంతపురం (పుట్టపర్తి సమాచార్ న్యూస్) :** జిల్లాలో ఈనెల 3వ తేదీన నిర్వహించనున్న నేషనల్ ఎలిజిబులిటీ కమ్ ఎంట్రెన్స్ టెస్ట్ (నీట్-యుజి) పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి



చేసినట్లు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని, అనంతపురంలో 6, గుత్తిలో 2 కేంద్రాలు కలిపి మొత్తం 8 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ పరీక్షకు మొత్తం 3,616 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని చెప్పారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు మధ్యాహ్నం 1:30 గంటలలోపు చేరుకోవాలని, ఆ తర్వాత ఎవరినీ అనుమతించబోమని స్పష్టం చేశారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఈ-అడ్మిట్ కార్డ్‌తో పాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన అసలు ఐడీ కార్డు తీసుకురావాలని సూచించారు. మొబైల్ ఫోన్లు, బ్లూటూత్ వంటి కమ్యూనికేషన్ పరికరాలకు అనుమతి లేదని తెలిపారు. అన్ని కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి కేంద్రానికి తహసీల్దార్‌ను డ్యూటీ మేజిస్ట్రేట్‌గా నియమించినట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (చీూా) ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కీలక పరీక్షను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

### చిలమత్తూరులో గుప్తనిధుల

# వేటగాడు అరెస్ట్

**హిందూపురం (పుట్టపర్తి సమాచార్ న్యూస్) :** జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు హిందూపురం డిఎస్పీ కెవి మహేష్ ఆధ్వర్యంలో చిలమత్తూరు పోలీసులు





గుప్తనిధుల కోసం తవ్వకాలు జరుపుతున్న వ్యక్తిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా హిందూపురం డిఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో డిఎస్పీ కెవి మహేష్ కేసు వివరాలను వెల్లడించారు. అనకాపల్లి జిల్లాకు చెందిన మంకు నాయుడు గత పది సంవత్సరాలుగా తిరుపతిలో నివాసం ఉంటూ, నెల రోజుల క్రితం కొడికొండ చెక్‌పోస్ట్ వద్ద గది అద్దెకు తీసుకుని గుప్తనిధుల కోసం అన్వేషణ చేస్తూ ఉన్నాడు. చిలమత్తూరు మండలం ముచ్చలగుట్టలో తవ్వకాలు జరుపుతుండగా స్థానికుల సమాచారంతో నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టినట్లు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి రెండు డ్రిల్లింగ్ మిషన్లు, ఆరు బ్యాటరీలు, మూడు చార్జర్లు, ఒక పవర్ సప్లై బాక్స్, 25 జెలిటిన్ స్టిక్స్, ఏడు డ్రిల్లింగ్ బిట్స్, రెండు టార్చ్ లైట్లు, ఒక ఇనుప గడ్డపార, ద్విచక్ర వాహనం, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. నిందితుడిపై తిరుపతి అలిపిరి పోలీస్ స్టేషన్‌లో కూడా కేసు ఉన్నదని, ప్రస్తుతం కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. గుప్తనిధులు ఉన్నాయని చెప్పే వారి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని, ఎక్కడైనా ఇలాంటి కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని డిఎస్పీ సూచించారు.

# సీసీ కెమెరాలతో చైన్ స్నాచర్ అరెస్ట్

**- రూ.2 లక్షల బంగారు గొలుసు స్వాధీనం**

**కదిరి (పుట్టపర్తి సమాచార్ న్యూస్) :** శ్రీ సత్యసాయి జిల్లాలో చోరీలను అరికట్టేందుకు పోలీసులు చేపట్టిన చర్యల్లో భాగంగా కదిరి పట్టణంలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసును






సీసీ కెమెరాల సహాయంతో పోలీసులు వేగంగా ఛేదించారు. రూ.2 లక్షల విలువైన బంగారు తాళిబొట్టు గొలుసును అపహరించిన నిందితుడిని అరెస్ట్ చేసి, దొంగిలించిన ఆభరణంతో పాటు నేరానికి ఉపయోగించిన స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. కదిరి టౌన్‌లో నివసించే పైపల్లి శాంతి అనే మహిళ ఏప్రిల్ 28 సాయంత్రం పని ముగించుకుని ఇంటికి వెళ్తుండగా, గుర్తుతెలియని వ్యక్తి స్కూటీపై వచ్చి ఆమె మెడలో ఉన్న బంగారు తాళిబొట్టు గొలుసును లాక్కొని పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కదిరి టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసిన పోలీసులు పట్టణంలోని సీసీ కెమెరాలను పరిశీలించి నిందితుడిని గుర్తించారు. మే 2 ఉదయం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ గ్రౌండ్ సమీపంలో భూక్యా రమేశ్ నాయక్‌ను అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి రూ.2 లక్షల విలువైన బంగారు గొలుసుతో పాటు బ్లూ కలర్ స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితుడు కదిరి ా్రూ్రణజూలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ, చెడు వ్యసనాలకు లోనై అప్పుల పాలై సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ నేరానికి పాల్పడినట్లు వెల్లడైంది. ఈ కేసు వివరాలను వెల్లడిస్తూ జే. శివ నారాయణ స్వామి, డిఎస్‌పి, కదిరి సబ్ డివిజన్ మాట్లాడుతూ, సీసీ కెమెరాల సహాయంతో నేరాలను త్వరితగతిన ఛేదించగలమని, ప్రజలు కూడా తమ ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే నేరాలకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించి రివార్డులు అందజేశారు.

### రాంపురం చెరువు ఫీడర్ ఛానల్ పనులను...

# పరిశీలించిన జిల్లా కలెక్టర్

**పెనుకొండ (పుట్టపర్తి సమాచార్ న్యూస్) :** రాంపురం గ్రామపంచాయతీ పరిధిలో 'జలధార - జల హారతి' కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ఉపాధి హామీ పనులను జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్‌ప్రసాద్ శనివారం పరిశీలించారు. మరవపల్లి చెరువు నుండి చెర్లోపల్లి చెరువు వరకు కొనసాగుతున్న ఫీడర్ ఛానల్ పనులను ఆయన తనిఖీ చేశారు. మొత్తం 4,000 మీటర్ల పొడవునా ?19.81 లక్షల అంచనా వ్యయంతో ఈ పనులు కొనసాగుతున్నాయి.పనుల్లో పాల్గొంటున్న 262 మంది కూలీలతో కలెక్టర్ మాట్లాడి, రోజుకు ?307 చొప్పున వేతనం అందుతున్నదని, బిల్లులు సకాలంలో జమ అవుతున్నాయని తెలుసుకున్నారు. పనుల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, మేట్ మౌనికతో పాటు ఉపాధి హామీ సిబ్బందిని అభినందించారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉమాదేవి, తహశీల్దార్ స్వాతి, ఏపీవో సంజీవరెడ్డి, నీటి పారుదల శాఖ అధికారులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.




### ప్రజా సమస్యల పరిష్కారానికి...

# తొలి ప్రాధాన్యత

**: ఎమ్మెల్యే పరిటాల సునీత**

**ఆత్మకూరు (పుట్టపర్తి సమాచార్ న్యూస్) :** ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఆత్మకూరు



తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించారు. మొత్తం 88 అర్జీలు అందగా, అందులో 39 రెవెన్యూ, 38 పంచాయతీ రాజ్ విభాగాలకు సంబంధించినవని తెలిపారు. ఈ సమస్యలను అధికారులు అత్యంత సీరియస్‌గా తీసుకుని తక్షణ పరిష్కారం చూపాలని ఆదేశించారు. భూ వివాదాల విషయంలో ఇరు వర్గాల వారితో చర్చించి రాజీ మార్గంలో పరిష్కారం కనుగొనాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎంత చేసినా వ్యక్తిగత సమస్యలు పరిష్కరించకపోతే ప్రజల్లో అసంతృప్తి నెలకొంటుందని అన్నారు. ముఖ్యంగా పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించిన సమస్యలు త్వరితగతిన పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పాడి రైతులకు పశువుల దాణాను పంపిణీ చేశారు. వేసవి కాలంలో పశువులను జాగ్రత్తగా సంరక్షించాలని సూచిస్తూ, పాలధార కార్యక్రమం ద్వారా ప్రభుత్వం సబ్సిడీపై దాణా అందిస్తున్నదని తెలిపారు. 50 కిలోల దాణాకు రూ.1350 ధర ఉండగా, రూ.230 సబ్సిడీ ఇస్తున్నట్లు వివరించారు. కాగా, ఆత్మకూరు మండలానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు మొత్తం రూ.2.95 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్) చెక్కులను ఎమ్మెల్యే సునీత అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అనారోగ్య కారణాలతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేదలకు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా అందిస్తున్న సాయం ఎంతో ఉపయుక్తంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఉదారంగా సహాయం చేస్తున్నారని తెలిపారు.

# కదిరిలో బీజేపీ బలం పెంపు

**- పలువురు నేతల చేరిక**

**కదిరి(పుట్టపర్తి సమాచార్ న్యూస్) :** భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి కదిరి నియోజకవర్గంలో మరింత బలం చేకూరింది. వివిధ పార్టీలకు చెందిన పలువురు



నాయకులు తమ అనుచరులతో కలిసి బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమం బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి నివాసంలో జరిగింది. ఆయన కొత్తగా చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కదిరి పట్టణం, రూరల్ మండలాలకు చెందిన సూర్యనారాయణ రెడ్డి, రామచంద్ర రెడ్డి సహా పలువురు నేతలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీ వైపు వస్తున్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై విశ్వాసంతోనే తాము పార్టీలో చేరినట్లు కొత్త నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


### గురుకుల విద్యార్థుల ప్రతిభకు

# ఎమ్మెల్యే సునీత ప్రశంసలు

**- విద్యార్థినుల సత్కారం, దేవాలయానికి రూ.30 లక్షల విరాళం**

**రామగిరి (పుట్టపర్తి సమాచార్ న్యూస్) :** రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. రామగిరి మండలం నసనకోట సమీపంలోని





ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాల పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థినులను ఆమె అభినందించారు. టాప్ ర్యాంకులు సాధించిన నలుగురు విద్యార్థినులను అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో శాలువాలతో సత్కరించి నగదు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను కూడా ప్రత్యేకంగా అభినందించి మొమెంటోలు అందిం చారు. ప్రతిభ కనబరిచిన వారిలో కనగానపల్లికి చెందిన గరుగు అక్షయ (581 మార్కులు), మన్నీల గ్రామానికి చెందిన వహీదా (565), తగ్గుపర్తికి చెందిన గ్రీష్మ (581), పాలవాయి గ్రామానికి చెందిన జాహ్నవి (577) ఉన్నారు. ప్రతి ఏడాది నసనకోట గురుకుల విద్యార్థినులు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని, ఈ విజయాల్లో విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల శ్రమ ప్రధాన కారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉండటంతో విద్యార్థులు కార్పొరేట్ స్థాయిలోనే ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు. అనంతరం రాప్తాడు నియోజకవర్గంలోని శ్రీ పండమేటి వెంకటరమణ స్వామి దేవాలయ అభివృద్ధి కోసం దాతల ద్వారా సేకరించిన రూ.30 లక్షల విరాళాన్ని దేవస్థానం కమిటీకి అందజేశారు. ఆలయ అభివృద్ధికి దేవాదాయ శాఖ ద్వారా కూడా నిధులు సమకూర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని, పండమేరు పరిసరాల్లో పార్కు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు.

### రూ.15 వేల కోట్ల పెట్టుబడులకు

# కూటమి నేతల పాలాభిషేకం

**కదిరి (పుట్టపర్తి సమాచార్ న్యూస్) :** శ్రీ సత్యసాయి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి రూ.15 వేల కోట్ల పెట్టుబడులు రానున్న నేపథ్యంలో బీజేపీ, తెలుగుదేశం, జనసేన కూటమి నేతలు కదిరిలో పాలాభిషేకం నిర్వహించారు.



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాలను స్వాగతిస్తూ ప్రధాని, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుతో యువతకు భారీగా ఉద్యోగావకాశాలు లభిస్తాయని, జిల్లా ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని అన్నారు. ఎలక్ట్రానిక్ కండక్టర్ పరిశ్రమ వంటి ప్రాజెక్టులు ప్రాంత అభివృద్ధికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాతృ మరణాల నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలే కీలకం

**: జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్**

**పుట్టపర్తి (పుట్టపర్తి సమాచార్ న్యూస్) :** జిల్లాలో మాతృ మరణాల నివారణ కోసం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు,








సిబ్బంది అత్యంత అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ కన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన మాతృ మరణాల సమీక్షా సమావేశం (వీణూ=)లో ఆయన మాట్లాడారు. గర్భిణీలలో రక్తహీనత, అధిక బరువు (ఒబేసిటీ) వంటి సమస్యలను తొలి త్రైమాసికంలోనే గుర్తించి తగిన చికిత్స అందించాలని సూచించారు. రక్తహీనత ఉన్న వారికి ఐరన్ సుక్రోజ్ (ఖీజవీ) ఇంజెక్షన్లు తప్పనిసరిగా ఇవ్వాలని పేర్కొన్నారు. హై-రిస్క్ గర్భిణీలను ప్రసవానికి వారం ముందే ఉన్నత ఆసుపత్రులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాల్య వివాహాలు, టీనేజ్ గర్భాల వల్ల కలిగే ప్రమాదాలపై గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంల ద్వారా విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. అన్ని ఆసుపత్రుల్లో టిఫ్ఫా (౧×ఖీఖీూ) స్కాన్ సౌకర్యం అందుబాటులో ఉండేలా చూడాలని, లేబర్ రూమ్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. జనవరి నుంచి మార్చి వరకు నమోదైన మాతృ మరణాల కేసులను సమీక్షించిన కలెక్టర్, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డాక్టర్ ఎస్. ఫైరోజా బేగం, డిఐఓ డాక్టర్ నాగేంద్ర నాయక్ తదితర వైద్య అధికారులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ రూరల్ ఎస్సై పదవి విరమణ
# సన్మాన కార్యక్రమం

**పోలీసు శాఖలో అమరవరపు సైదులు 37 ఏండ్ల సర్వీస్ చిరస్మరణీయం**

**మిర్యాలగూడ మే 02సంక్షేమ సాక్షి:** మిర్యాలగూడ రూరల్ ఎస్సైగా సేవలందించిన అమరవరపు సైదులు గత 37 ఏళ్ల నుంచి పోలీస్ డిపార్ట్మెంట్ లో కానిస్టేబుల్, హెడ్



కానిస్టేబుల్,ఏ ఎస్ ఐ, ఎస్ ఐ, గా సేవలందించి పదవి విరమణ పొందిన సందర్భంగా తోటి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ లక్ష్మయ్య ఏ ఎస్ ఐ రాము నాయక్, సెక్షన్ ఇంచార్జ్ జానకి రాములు,రైటర్లు హెడ్ కానిస్టేబులు,కానిస్టేబుళ్లు, హోంగార్డులు,తదితర సిబ్బంది ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు శాఖ పూర్తిస్థాయిలో ప్రజల కోసం సేవలందించే విషయంలో ముందుండి పోరాడుతుంది.దానిలో 37 సంవత్సరాల నుండి సుదీర్ఘంగా ప్రజా సంక్షేమ కోసం, శాంతి భద్రతల కోసం,పోరాటం చేసి ప్రజలకు సేవలు అందించినటువంటి అమరావరపు సైదులు యొక్క పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో సహజమైనది అన్నారు. రిటైర్మెంట్ తోటి బాధ్యతలు అయిపోయినవి అని వదిలివేయకుండా ప్రజల యొక్క శాంతి భద్రతల విషయంలోనూ ప్రజలను చైతన్యవంతులు చేసే విషయంలోనూ పూర్తిస్థాయిలో వారి సేవలను భవిష్యత్తులో కూడా రిటైర్మెంట్ అనంతరం సామాన్య పౌరుడిగా ప్రజలతో కలిసి తోటి వారికి ఒక ఆదర్శంగా నిలవాలని ఈసందర్భంగా వారు అన్నారు. సైదులు చేసిన సేవలను ఈసందర్భంగా ప్రతి ఒక్కరు కొనియాడారు. అనంతరం ఈ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎ ఎస్ ఐ రాము నాయక్, సెక్షన్ ఇంచార్జ్ జానకి రాములు,హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు,శ్రీకాంత్ నాయక్,కానిస్టేబుళ్లు బాల్తి సైదులు,కొంచెం సైదులు, మహిళా సిబ్బంది,హోమ్ గార్డ్ ఆఫీసర్స్,ఆఫీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**ఉపాధిహామీ పనులు సమర్థంగా అమలు చేయాలి:పీడీ శ్రీనివాస విశ్వనాథ్**

**ఏజెన్సీలో ప్రతి గిరిజనుడికి పని కల్పనపై దృష్టి**


**దేవీపట్నం మే 02 సంక్షేమ సాక్షి:** ఉపాధిహామీ పథకాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయాలని, సిబ్బంది అలసత్వం వల్ల శ్రామికులు నష్టపోతే కఠిన చర్యలు తప్పవని జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ హెచ్చరించారు. శనివారం దేవీపట్నంలోని ఎం.జీ. ఎన్. ఆర్.ఈ.జీ.ఎస్ కార్యాలయంలో సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు ఏజెన్సీ ప్రాంతంలో పని కోరిన ప్రతి గిరిజనుడికి ఉపాధి కల్పించాలని సూచించారు. నెలకు కనీసం 90 వేల పనిదినాలు సృష్టించేలా సిబ్బంది కృషి చేయాలని పేర్కొన్నారు.జిల్లాలో సుమారు 3 వేల పనులు మంజూరై, వాటి విలువ రూ.160 కోట్లు ఉంటుందని తెలిపారు. ప్రతి గిరిజన కుటుంబానికి సంవత్సరానికి 125 రోజుల ఉపాధి కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థకు సూచించారు. జలధార పనులకు ప్రాధాన్యతనిస్తూ భూగర్భ జలాలు పెరగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. క్షేత్రస్థాయిలో సహాయకులు గ్రామస్థాయి ప్రణాళికలు సిద్ధం చేసి ముందుగానే శ్రామికులకు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం పాలకలువ చెరువు పనులను పరిశీలించి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సల్మాన్ రాజు, ఏపీఓ వీది లక్ష్మీనారాయణ, టీఏ మూడే కామేశ్వరరావు, ఎఫ్ఏ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.





## మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావుకు
# నివాళులర్పించిన ఉయ్యాల ప్రవీణ్

**నాయుడుపేట మే 02సంక్షేమ సాక్షి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు కు సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీఇంచార్జి, నాయుడుపేట ఏ.ఎం.సి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ ఘన నివాళులు అర్పించారు.మాజీ సీఎం నాదేండ్ల భాస్కరరావు ఉత్తరక్రియలో పాల్గొన్న ఉయ్యాల ప్రవీణ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి,జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆయన పితృవియోగానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఆ మహానేత ఆత్మకు సద్గతులు ప్రాప్తించాలని,వారి కుటుంబ సభ్యులకు ఈ తీరని లోటును భరించే మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఉయ్యాల ప్రవీణ్ తోపాటు పలువురు జనసేన నాయకులు జనసైనికులు పాల్గొని మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు కు శ్రద్ధాంజలి ఘటించారు.



## ఎం.సి.హెచ్ బ్లాక్ తరలింపునకు ముహూర్తం ఖరారు: కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశాలు

**పల్నాడు మే 02సంక్షేమ సాక్షి :** జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా శనివారం తన ఛాంబర్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాతా శిశు ఆరోగ్య కేంద్రం (ఎంసీహెచ్) బ్లాక్ మార్పిడిపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొత్త ఆసుపత్రి భవనంలోకి వైద్య సేవలను తరలించే షెడ్యూల్‌ను ఖరారు చేశారు. మే 5వ తేదీన వచ్చే లేబర్ రూమ్ స్వాబ్ పరీక్షా ఫలితాల ఆధారంగా, మే 6న ఆసుపత్రి విభాగాల మార్పిడి ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మే 7వ తేదీ నుండి నూతన భవనంలో గైనకాలజీ మరియు పీడియాట్రిక్స్ విభాగాల ద్వారా మాతా శిశు వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తాయని ఆమె వెల్లడించారు.మరోవైపు, లింగంగుంట్లలోని కొత్త ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న టి.బి. విభాగాన్ని పాత ఆసుపత్రికి మార్చేందుకు కలెక్టర్ అనుమతినిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త (డీసీహెచ్ఎస్) డాక్టర్ ఎం. ప్రసూన, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ డాక్టర్ కే. హేమంత్ కుమార్ నాయక్, ఫార్మసీ ఆఫీసర్ సురేష్ బాబు, ఎం. వెంకట భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.




## ఫెయిల్ అయిన 10వ తరగతి విద్యార్థులకు...
# 20 రోజుల ప్రత్యేక రెమిడియల్ తరగతులు

**20 మందికి పైగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక కోచింగ్ కేంద్రాల ఏర్పాటు**

**విద్యా ప్రమాణాల పెంపుకు సమగ్ర చర్యలు చేపట్టాలి...జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల మే 02 సంక్షేమ సాక్షి :** 10వ తరగతి పరీక్షల్లో అనుత్తీర్ణులైన విద్యార్థుల కోసం రాబోయే 20 రోజుల పాటు ప్రత్యేక రెమిడియల్ తరగతులు నిర్వహించి, వారందరూ ఉత్తీర్ణులయ్యేలా సమగ్ర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం అమరావతి సచివాలయం నుంచి విద్యాశాఖ కమిషనర్ తమీమ్ అన్సారియా, ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్ ఆధ్వర్యంలో "బడి పిలుస్తోంది" కార్యక్రమం, రెమిడియల్ తరగతుల అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జూమ్ సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 10వ తరగతిలో ఫెయిల్ అయిన 3,743 మంది విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, వారి విద్యా లోపాలను గుర్తించి ఉత్తమ విద్యాబోధన అందించాలని డీఈఓ జనార్ధన్ రెడ్డిని ఆదేశించారు. కనీసం 20 మంది విద్యార్థులు ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి, సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయులతో తరగతులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ప్రస్తుత ఉత్తీర్ణత శాతం 84.73గా ఉండగా, ప్రభుత్వ పాఠశాలల ఉత్తీర్ణత శాతం 78.24గా నమోదైందని తెలిపారు.ఈ శాతాన్ని వందశాతానికి పెంచే దిశగా కృషి చేయాలని, విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.అడ్మిషన్ల ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, 5 సంవత్సరాలు పూర్తైన ప్రతి చిన్నారిని తప్పనిసరిగా మొదటి తరగతిలో చేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల నుండి విద్యార్థులు బయటకు వెళ్లకుండా ట్రాన్సిషన్ విధానాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. అదేవిధంగా, 60 మందికి పైగా విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలను 'మోడల్ ప్రైమరీ పాఠశాలలు'గా అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు మరియు రెమిడియల్ తరగతుల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.






## కొత్తపేటలో ఆసరా పెన్షన్లు అందక మండుటెండలో
# వృద్ధుల ఇబ్బందులు

**పెన్షన్ పైకంలో 16 రూ,లు గోవిందా...!**

**మహబూబాబాద్ మే 02 సంక్షేమ సాక్షి:** మండలంలోని కొత్తపేట పంచాయతీ పరిధిలో పోస్ట్ ఆఫీస్ సిబ్బంది ద్వారా ఆసరా పెన్షన్ దారులకు ప్రతినెల ఆసరాను అందజేయడం పరిపాటిగా మారింది.ఏప్రిల్ ఆసరా పెన్షన్ కోసం శనివారం కొత్తపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో పెన్షన్ కోసం ఎండను సైతం లెక్క చేయకుండా వృద్ధులు, మహిళలు, వికలాంగులు పెన్షన్ డబ్బుల కోసం అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.ఆసరా పెన్షన్ నెలకు 2016 ఇవ్వవలసి ఉండగా, అన్ని రకాల పెన్షన్ లబ్ధిదారులకు పైన 16 రూపాయలు ఇవ్వడం లేదని ఆరోపణలు ఉన్నాయి.అధికారులు స్పందించి సక్రమంగా ప్రభుత్వం అందించిన ఆసరా పెన్షన్ సక్రమ మార్గంలో ఆసరా లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేయాలని పలువురు వేడుకుంటున్నారు.దీనిపై కొత్తపేట పోస్ట్ ఆఫీస్ బీపీఎం గట్టు కమలాకర్ ను వివరణ కోరగా ఆరోగ్యరీత్యా మూడు నెలలు సెలవు పెట్టానని ,ఏబిపిఎమ్ బాలాజీ ఒక్కరే ఉండటంతో గ్రామ పంచాయితీలో ఆసరా పెన్షన్ల పంపిణీ వేరే వారికి అప్పజెప్పడం జరిగిందని వారు పంపిణీ చేయడంలో కొంత ఆలస్యం జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు.



# సెలవుల్లో ఊరికి వెళ్తున్నారా.. ఐతే జర భద్రం

**ఎమ్మిగనూరు మే 02 సంక్షేమ సాక్షి :** వేసవి సెలవుల్లో ఖాళీ ఇళ్లు దొంగల లక్ష్యంగా మారుతున్నాయి. ఎమ్మిగనూరు పోలీసులు సీసీ కెమెరాలు, స్మార్ట్ అలారంలు,బ్యాంక్ లాకర్‌లో విలువైన వస్తువులు ఉంచాలని సూచిస్తున్నారు.విద్యార్థులకు వేసవి సెలవులు కావడంతో చాలా మంది కుటుంబ సమేతంగా విహార యాత్రలు, బంధువుల ఇళ్లకు, పుణ్య క్షేత్రాలకు, రోజుల వారి తిరుగు తుంటారు. దీన్ని అదనుగా చేసుకుని దొంగలు వారి ఇళ్లను గుర్తించి దొంగతనానికి పాల్పడే ప్రమాదం ఉంది. తాళాలు వేసిన ఇళ్లే దొంగల లక్ష్యంగా మారుతున్నాయి. ఇంటి వద్ద ఒంటరిగా ఉన్న వృద్ధులపై దాడులకు తెగబడిన ఘటనలు కూడా ఇటీవల వెలుగు చూస్తున్నాయి.ఈ నేపథ్యంలో కొన్ని రోజుల పాటు ఇంటికి రాకుండా ఊరు ప్రయాణాలు సాగించే వారికి ఎమ్మిగనూరు పోలీసులు కొన్ని జాగ్రత్తలు సూచిస్తున్నారు. అయితే అలాంటి వారికి చెక్ పెడుతున్నారు పోలీసులు. ఇంటికి తాళం వేసి ఎక్కువ రోజులు రాకుండా ఉండే వారు స్థానిక పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇవ్వాలి. అలాగే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాలను నివారించవచ్చు అని చెబుతున్నారు. వీటి ద్వారా ఎప్పటికప్పుడు ఇంటి పరిసరాలను ఈ సీసీ కెమెరాలు ద్వారా గమనించవచ్చు. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు గమనిస్తే పోలీసులకు లేదా 100 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి.విలువైన ఆభరణాలు, బంగారం, వెండి, విలువైన వస్తువులను బ్యాంక్ లాకర్‌లో భద్రపరుచుకోవాలి. ద్వారానికి వేసిన తాళం బయటకు కనపడకుండా జాగ్రత్తలు పాటించాలి అని టౌన్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి తెలిపారు . పట్టణాలలో పెద్దలు, దుకాణాదారులు ముందుకు వస్తే కెమెరాలను ఏర్పాటు చేయిస్తాం. ఊరు ప్రయాణాలు వెళ్లి, వచ్చేటప్పుడు పోలీసులకు సమాచారం ఇస్తే ఆ ప్రాంతాల్లో గస్తీ నిర్వహిస్తాం.



## ఇంటింటికీ పింఛన్లు పంపిణీ చేసిన
# కమిషనర్ రాహుల్ మీనా

**ఎన్టీఆర్ భరోసా పింఛన్లు సద్వినియోగం చేసుకోవాలి**

**27,600 మందికి ?12.18 కోట్లు విడుదల**


**రాజమహేంద్రవరం మే 02 సంక్షేమ సాక్షి:** ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. శుక్రవారం ఉదయం కంబాలపేటలో ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేసి, లబ్ధిదారుల పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా కేటగిరీల వారీగా పింఛన్ మొత్తాలు సక్రమంగా అందుతున్నాయా అనే అంశంపై దృష్టి సారించారు. లబ్ధిదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలు, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పింఛన్ అందిస్తున్నారా లేదా అనే విషయాన్ని కూడా ఆరా తీశారు.ప్రతినెలా ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీ చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని కమిషనర్ తెలిపారు. నగరంలో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ఉదయం 6 గంటల నుంచే అధికారుల పర్యవేక్షణలో పంపిణీ జరుగుతోందని పేర్కొన్నారు. మే నెలకు సంబంధించిన పింఛన్ల కోసం నగరంలోని 27,600 మంది లబ్ధిదారులకు ?12 కోట్ల 18 లక్షల 12 వేల నిధులు విడుదల చేసినట్లు వెల్లడించారు. సాయంత్రంలోపు 100 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ శైలజవల్లి, ఎంహెచ్ఓ వినూత్నతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## మర్యాదపూర్వకంగా టిటిడి మాజీ చైర్మన్
# కరుణాకర్ రెడ్డిని కలిసిన దీపక్ రెడ్డి

**రైల్వే కోడూరు మే 02 సంక్షేమ సాక్షి:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పునరంకితం కావాలని ఆ పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం తిరుపతిలో భూమన కరుణాకర్ రెడ్డిని అన్నమయ్య జిల్లా బూత్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పాముారు దీపక్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.?అనంతరం జరిగిన భేటీలో పార్టీ సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూపార్టీకి బూత్ స్థాయి కార్యకర్తలే వెన్నెముక అనివారి కృషితోనే పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలో పార్టీ కార్యకలాపాలను మరింత వేగవంతం చేయాలని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల పక్షాన నిలవాలని సూచించారు. ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి చురుగ్గా పాల్గొనాలని దీపక్ రెడ్డికి దిశానిర్దేశం చేశారు.



# సంపాదనలో కొంత సేవకే వినియోగించాలి..కేశవభట్ల


**శ్రీనివాసరావు సేవలు ఆదర్శనీయం: ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి**

**500 మందికి కళ్లజోళ్లు, 48 మందికి ఉచిత క్యాటరాక్ట్ శస్త్రచికిత్సలు**

**రాజమహేంద్రవరం మే 02 సంక్షేమ సాక్షి:** పేదలకు సేవలు అందించడంలో కేశవభట్ల ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కేశవభట్ల శ్రీనివాసరావు చేస్తున్న సేవలు సమాజానికి ఆదర్శమని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. శనివారం ధవళేశ్వరం జక్కంపూడి సీతారత్నం కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ఉచిత కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీనివాసరావు రెండున్నర దశాబ్దాలుగా పేదవర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఉద్యోగ జీవితంలోనే కాకుండా పదవీ విరమణ అనంతరం కూడా తన సంపాదనలో కొంత భాగాన్ని ట్రస్ట్ ద్వారా సేవలకు వినియోగించడం గొప్ప విషయమన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.ట్రస్ట్ చైర్మన్ కేశవభట్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ గత నెల 25న నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరంలో గుర్తించిన 500 మందికి ఉచిత కళ్లజోళ్లు అందజేసినట్లు తెలిపారు. వేమగిరి పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి సహకారంతో 48 మందికి ఉచిత క్యాటరాక్ట్ శస్త్రచికిత్సలు నిర్వహించామని చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్, రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పందురి అప్పారావు, యడ్ల మహేష్, ఆళ్ల ఆనందరావు, పుక్కళ్ల రాజు, ట్రస్ట్ సభ్యులు చిటికెన వెంకటరమణ, బండారు శ్రీనివాస్, అన్నదాత నాగరాజు, సుంకర చంద్రమౌళి, కేశవభట్ల శ్రీమంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.





సంక్షేమ సాక్షి
తెలుగు దిన పత్రిక

ఆదివారం 03 మే, 2026

## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్

# కొండంత అండ

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నందికొట్కూరు సంక్షేమ సాక్షి :** పేద రోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా ఉంటుందని, సీఎం చంద్రబాబు నాయుడు కూడా పేద రోగులను దృష్టిలో పెట్టుకొని సీఎం రిలీఫ్ కు ఎంపీ గా తాను సిఫారసు చేయగానే అవసరమైన నిధులు




విడుదల చేయడం అభినందనీయమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. నంద్యాల బొమ్మలసత్రం లోని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు అందజేశారు. నంద్యాల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బోరెడ్డి వెంకట కృష్ణారెడ్డి కి రూ.1,51,616 లు, నంద్యాల ఎస్ బి ఐ కాలనీకి చెందిన శివశంకవ రెడ్డికి రూ.132,620 లు నంద్యాల పట్టణం నడిగడ్డకు చెందిన ఎస్. మహబూబ్ బాషా కు రూ. 35,900 లు, గోస్పాడు మండలం దీబగుంట్ల కు చెందిన వై. ఓబులేసుకు రూ. 35914 లు, ఆళ్ళగడ్డ నియోజకవర్గం రుద్రవరం మండలం, ఎరగుడిదిన్నె గ్రామానికి చెందిన ఎన్. తిక్క నవసమ్మ కు రూ. 42000 లు, కొత్తపల్లి మండలం దుద్యాల గ్రామానికి చెందిన ఎం. ననాగ లింగమ్మ కు రూ. 32,324 లు, నంద్యాల మండలం కానాల గ్రామానికి చెందిన సయ్యద్ షాహిదాకు రూ. 30514 లు, దొర్నిపాడు గ్రామానికి చెందిన సి.ఈశ్వరమ్మ కు రూ.143490 లు, నంద్యాల నీలివీధికి చెందిన నాగ లక్ష్మమ్మ కు రూ.60,000 లు, కర్నూలు శారదా నగర్ కు చెందిన జి. నార్దిని కి రూ.40810 ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అందజేశారు. మా వినతిని మన్నించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు వెంటనే విడుదల చేసినందుకు, నిధుల విడుదలకు కృషి చేసిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి భాధితులు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి తదితర టీడీపీ నాయకులు ఉన్నారు.

## జిల్లాలో బడి బస్సులపై...

# సమగ్ర తనిఖీలు

### - భద్రతా లోపాలుంటే నోటీసులు

**అనంతపురము :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని స్కూలు బస్సులపై సమగ్ర తనిఖీలు చేపడుతున్నట్లు జిల్లా ఉప రవాణా కమిషనర్ ఎం. వీర్రాజు తెలిపారు. మోటార్ వాహన చట్టం 1989లోని సెక్షన్ 185 మరియు ూ×ూ-63 నిబంధనల ప్రకారం బడి బస్సుల్లో ఉండవలసిన ఎమర్జెన్సీ ద్వారాలు, అగ్ని మాపక పరికరాలు, వెహికల్ లొకేషన్ ట్రాకింగ్ డివైసులు, పానిక్ బటన్లు, సీట్ల సంఖ్య, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, కిటికీల వద్ద రైలింగ్స్ తదితర భద్రతా ప్రమాణాలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ తనిఖీలలో భద్రతా నిబంధనలు పాటించని బస్సు యజమానులు లేదా పాఠశాల యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసి, వారం రోజులలోపు లోపాలను సరిచేయాలని సూచిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 680 బడి బస్సులు ఉన్నట్లు వెల్లడించారు

## చేనేత కళాకారులు, పవర్-లూమ్ యూనిట్లకు

# ఉచిత విద్యుత్ పథకం విజయవంతమైన అమలు

**నెల్లూరు :** చేనేత కళాకారుల కుటుంబాలు మరియు పవర్-లూమ్ యూనిట్లకు ఉచిత విద్యుత్ హామీని ప్రభుత్వం అమలు చేస్తూ కీలక ముందడుగు వేసింది. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2026 ఏప్రిల్ 1 నుంచి అర్హులైన చేనేత కుటుంబాలకు 200 యూనిట్ల వరకు, పవర్-లూమ్ యూనిట్లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం అందిం చేందుకు ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. చేనేత మరియు జౌళి శాఖ, ఆంధ్రప్రదేశ్ ఎనర్జీ శాఖల సమన్వయంతో ఇప్పటివరకు మొత్తం 50,252 చేనేత కళాకారుల కుటుంబాలు, 6,995 పవర్-లూమ్ యూనిట్లు అధికారికంగా గుర్తించబడ్డాయి. వీరందరికీ తొలి నెలలోనే సున్నా విద్యుత్ బిల్లులు జారీ చేయడం ద్వారా పథకం అమలును విజయవంతంగా ప్రారంభించారు. ఈ పథకం ద్వారా చేనేత కుటుంబాలకు నెలకు సుమారు రూ.720 వరకు, సంవత్సరానికి సుమారు రూ.8,640 వరకు లబ్ధి చేకూరనుంది. అదే విధంగా పవర్-లూమ్ యూనిట్లకు నెలకు సుమారు రూ.1,800 వరకు, సంవత్సరానికి సుమారు రూ.21,600 వరకు ఆర్థిక ప్రయోజనం కలగనుంది. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో మాత్రమే 2,969 చేనేత కుటుంబాలు, 5 పవర్-లూమ్ యూనిట్లు ఈ పథకం ద్వారా ప్రత్యక్ష లబ్ధి పొందుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఈ ఉచిత విద్యుత్ పథకం అమలవుతుండటంపై చేనేత కళాకారులు, పవర్-లూమ్ యూనిట్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను

# వినియోగించుకోండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు, :** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## శ్రీశైలం దేవస్థానంలోని...

# చలివేంద్రాలు ఏర్పాటు

**శ్రీశైలం, సంక్షేమ సాక్షి** భక్తుల సౌకార్యార్థం దేవస్థానం పలుచోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేసింది. దేవస్థానశీ వైద్యశాల ఎదురుగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఈ రోజు కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి వారు మాట్లాడుతూ వేసవి తీవ్రత కారణంగా దేవస్థానం ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ చలివేంద్రాలలో చల్లని మంచినీటితో పాటు మజ్జిగ కూడా భక్తులకు అందజేయడం జరుగుతోందన్నారు. అదేవిధంగా కరివేన సత్రం, ఆర్టీసి బస్టాండు, సిద్ధరామప్ప వాణిజ్య సముదాయం, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మొదలైన చోట్ల కూడా



ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతోం దన్నారు. ఈ చలివేంద్రాలలో శివసేవకుల స్వచ్ఛంద సేవలను వినియోగించుకోడం జరుగుతోందన్నారు. దేవస్థానం సూచనల మేరకు పలు సత్రాల వారు కూడా ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తులందరికీ కూడా ఈ చలివేంద్రాలను వినియోగించు కోవాలన్నారు. కార్యక్రమములో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. నరసింహారెడ్డి, శివ సేవకుల విభాగపు పర్యవేక్షకులు టి.హిమబిందు, అన్నప్రసాద వితరణ విభాగపు పర్యవేక్షకులు పి.దేవిక తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# కంటి చూపే.... ప్రధానం

### 3వ రోజు కొనసాగిన ఉచిత కంటి వైద్య శిబిరం !!!

**సంక్షేమ సాక్షి పత్తికొండ :** ప్రపంచాన్ని చూడాలన్న కంటి చూపే ప్రధానమని తిరుపతి సిమ్స్ ఆస్పత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ పి.రామారావు తెలిపారు. శనివారం పత్తికొండ



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్వ విద్యార్థులు మరియు యువ స్పందన సొసైటీ ఆధ్వర్యంలో 3వ రోజు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. చెన్నై శంకర నేత్రలాయ కంటి ఆసుపత్రి, బెంగళూరు చిట్టెం హనుమాన్ ప్రసాద్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన "ఉచిత కంటి వైద్య శిబిరాన్ని" తిరుపతి స్విమ్స్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రామారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చెన్నై శంకర నేత్రాలయ ఆసుపత్రి వారు అత్యాధునిక పరికరాలతో కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల 1976 మొదటి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సింగరి శివయ్య, కిష్టప్ప ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు బెంగళూరు వాసవి అన్నదాన ట్రస్టు నిర్వాహకులు సీతారామ్ మజ్జిగ పంపిణీ చేశారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో దాదాపు 145 మందికి వైద్య పరీక్షలు చేశామని శంకర నేత్రాలయ ఆసుపత్రి కోఆర్డినేటర్స్ అరులు, నీరంజాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అడ్వకేట్ సురేష్ కుమార్, లెక్చరర్ వీరేశప్ప, యువ స్పందన సొసైటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు సురేంద్ర, లక్ష్మన్న, సెక్రటరీ నాగరాజు, సభ్యులు రమేష్, గిరి, రహిమాన్, జిలాన్, రాజేశ్వరి, వాలంటీర్లు, ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు

# రాగుల కొనుగోలు ప్రారంభం

### - క్వింటాలుకు రూ.4,297 మద్దతు ధర

**పుట్టపర్తి :** శ్రీ సత్యసాయి జిల్లాలో రబీ 2025-26 సీజన్‌కు సంబంధించి రైతుల నుండి కనీస మద్దతు ధరకు రాగుల కొనుగోలు ప్రారంభమైనట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ తెలిపారు. ప్రభుత్వం క్వింటాలుకు రూ. 4,297 ధర నిర్ణయించిందన్నారు. ఈ-క్రాప్‌లో రాగి పంట నమోదు చేసుకున్న రైతులు తమ దిగుబడిని అమ్ముకోవచ్చని సూచించారు. రైతులు సమీప రైతు సేవా కేంద్రాల్లో (ూఖ) వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. కొనుగోలుకు అవసరమైన గొనె సంచులు, రవాణా ఖర్చులు, హమాలీ ఛార్జీలను ప్రభుత్వమే భరిస్తుందని వెల్లడించారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా, నాణ్యతా ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందాలని జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కోరారు.

## ఉచిత కూలింగ్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన

# జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

### - చెరువుల అభివృద్ధి కే జలధార జల హారతి

### - మంత్రి బీ సీ జనార్ధన్ రెడ్డి...

**కొలిమిగుండ్ల: మే 1 (సంక్షేమ సాక్షి) :** కొలిమిగుండ్ల లో ఉచిత కూలింగ్ వాటర్ ప్లాంట్ ను నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా శనివారం ప్రారంభించారు. కోలిమిగుండ్ల గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మాత్యులు బీసీ జనార్ధన్ రెడ్డి తొమ్మిది లక్షల రూపాయల సొంత నిధులతో ఉచిత కూలింగ్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. ప్లాంట్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా విచ్చేసి రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డితో కలిసి ప్రారంభించి, ప్రజలకు అంకితం చేశారు. అనంతరం హనుమంతు గుండం పెద్ద చెరువును, తిమ్మనాయనపేట చెరువును పరిశీలించారు. పెద్ద చెరువు వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో జిల్లా కలెక్టర్ రాజకుమారిగణియా మాట్లాడారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జల ధార జల హారతి పథకాన్ని ప్రవేశ పెట్టారని, ఉపాధి హామీ పథకం ద్వారా చెరువులో పూడిక తీత పనులు, మరియు కాలువల శుభ్రం చేయడం లాంటి పనులు చేయడం వలన కురిసే వర్షపు నీరంతా చెరువులోకి చేరి ఉంటుందని తద్వారా భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయని రైతులకు ఈ జలాలు పంటలు పండించడానికి ఉపయోగపడతాయన్నారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మాత్యులు బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నీరు చెట్టు కార్యక్రమాన్ని ప్రారంభించి కొలిమిగుండ్ల సద్దల వెంకన్న చెరువు, కనకాద్రిపల్లె చెరువు, తిమ్మనాయన పేట చెరువు , హనుమంతు గుండం పెద్ద చెరువు పనులు చేశారన్నారు. ఆనాడు ఆ పనులు చేయడం వల్ల కురిసిన వర్షం అంతా చెరువుల్లో నిలువ ఉండి భూగర్భ జలం అభివృద్ధి చెందిందని తెలిపారు . నీరు చెట్టు పనులు చేసినప్పుడు వైసిపి ప్రభుత్వం విమర్శించిందని చెప్పారు. వైసిపి ప్రభుత్వం హయాంలో చెరువుల అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్ట లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెరువుల అభివృద్ధిలో భాగంగా జల ధార జలహారతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. జల ధార జల హారతి పథకాన్ని ప్రవేశ పెట్టాడని రైతులు ఈ పథకాన్ని చేయడంలో ప్రభుత్వానికి సహకరించాలని తెలిపారు. చెరువుల్లో నీళ్లు ఉంటే భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మూలే రామేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నంద్యాల రామేశ్వర్ రెడ్డి, కనకాద్రి పల్లె వీఆర్ లక్ష్మీరెడ్డి , కోటపాడు శివరామిరెడ్డి, శివారెడ్డి , తోట శివారెడ్డి, గూడూరు నాగేశ్వర్ రెడ్డి , గూలి నాగేశ్వర్ రెడ్డి, కామిని కృష్ణ రంగారెడ్డి, ఎంపీడీవో దస్తగిరి బాబు, డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళీశ్వర గౌడ్, ఆర్డబ్ల్యూసీ కరీముల్లా, అధికారులు, టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు పెంచాలి

### - బీజేపీ డిమాండ్

**సంక్షేమ సాక్షి పత్తికొండ :** పత్తికొండ మండలంలో గ్రామపంచాయతీ సిబ్బంది మరియు కార్మికుల సమస్యలపై భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శనివారం మండల అధ్యక్షుడు కరణం నరేష్ ఆధ్వర్యంలో డి ఎల్ డి వో, గ్రామపంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ కో-కన్వీనర్ గోవర్ధన్ నాయుడు మాట్లాడుతూ, గ్రామపంచాయతీ కార్మికులు చాలీచాలని జీతాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికిచ్చే జీతాలు వారు చేసే పనికి ఎంత మాత్రం సరిపోవడంలేదని వారి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని కావున వారి జీతాలు పెంచాలని ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ జీతాలు, సమయానికి చెల్లింపులు లేకపోవడం, పెండింగ్ బకాయిలు వంటి సమస్యలు కార్మికులను ఆర్థికంగా కుదేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రతి నెల నిర్దిష్ట తేదీలో జీతాలు చెల్లించే విధానం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే జ్రూఖీ, జుూ× వంటి సౌకర్యాలు కల్పించి కార్మికులకు భద్రత కల్పించాలని కోరారు. ఇకపోతే, సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, బీజేపీ అధికార ప్రతినిధి హోసూరు బ్రహ్మయ్య, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండి మల్లికార్జున, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సీసీ రంగన్న, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి రాంపల్లి రంగయ్య, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు రవీంద్ర, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మాలేఖరి వీరేష్, భగవాన్ రావు ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు హరీష్ నాయక్, అడ్వకేట్ లక్ష్మీనారాయణ, యువ మోర్చా నాయకులు బాబ్జి గౌడ్, మండల కార్యదర్శి నరసింహులు, కర్ణం చంద్ర కార్యకర్తలు మరియు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు...



Printed, Edited, Published and Owned by KURUVA SRINUVASULU, Printed at Uttejitha Publications# 48-80 1 U2, Budhwarapet, A.camp, Kurnool-518002, A.P.,
Publeshed from H.No. 91/4-31-3-1B BAAJI NAGAR Kurnool-518006, AP, RNI APTEL/2022/82637,Cell: 9951813334, e-mail : sankshemasaakshi@mail.com